సాక్షి 24|7

వికారాబాద్

ఆదివారం 7-1-2018



మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ఆర్టీసీని లాభాలబాట పట్టిస్తాం

- బడ్జెట్‌లో రూ. 1000 కోట్లు కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది
- రూ. 61 కోట్లతో 97 డిపోల్లో మౌలిక సదుపాయాలు
- రంగారెడ్డి రీజియన్‌కు 110 కొత్త బస్సులు అందించాం
- రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చర్యలు
- కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్

2లో



గంగ్యాడలో అసంపూర్తిగా ఉన్న డంపింగ్ యార్డు

చెత్తశుద్ధి ఏదీ?

- నత్తనడక డంపింగ్ యార్డుల నిర్మాణ పనులు
- జిల్లాకు 255 మంజూరు
- ఒక్కో యార్డుకు రూ. 1.62 లక్షలు కేటాయింపు
- ఇప్పటికి కేవలం 23 మాత్రమే పూర్తి
- పనులు కొనసాగుతున్నవి 42
- ఇంకా 190 గ్రామాల్లో ప్రారంభంకాని నిర్మాణాలు

గ్రామాల్లో వీధులు చెత్తమయం కాకుండా పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేయాలని సర్కార్ సంకల్పించింది. తద్వారా ఇంటింటి నుంచి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుల్లో వేసేందుకు ప్రతి గ్రామానికి ఓ వ్యక్తిని ఏర్పాటు చేసుకునేందుకు విధి విధానాలు రూపొందించింది. ప్రభుత్వ ఉద్దేశం బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో అధికారులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదు. జిల్లాకు 255 డంపింగ్ యార్డులను మంజూరు చేసిన సర్కార్.. ఒక్కోదాని నిర్మాణం కోసం రూ.1.62 లక్షలను కేటాయించింది. అయితే, ఇప్పటివరకు 23 డంపింగ్ యార్డులు పూర్తవగా మరో 42 నిర్మాణంలో ఉన్నాయి. 190 గ్రామాల్లో ఇంకాపనులే ప్రారంభించ లేదు.

సాక్షి, వికారాబాద్:

డంపింగ్ యార్డుల ఏర్పాటుకు స్థలాల సేకరణను ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు అప్పగించింది. వీటి ఏర్పాటు, నిర్మాణ బాధ్యతలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పర్యవేక్షిస్తోంది. పనుల్లో ఏమాత్రం పురోగతి లేకపోవడంతో ఆయా గ్రామాల వీధులు చెత్తాచెదారంతో

మిగతా 2వ పేజీలో ▶



స్వదేశీ శ్రీమంతులు

వివరాలు 8-9లో ▶

పీసీబీ.. క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్ పీసీబీ) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమానికి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ సహాయ మంత్రి మహేశ్ శర్మ, రాష్ట్ర మంత్రి జోగు రామన్న హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హరితహారం, మిషన్ కాకతీయ పథకం లక్ష్యాలను తెలియజేయడంతో పాటు దైనందిన జీవితంలో పర్యావరణహితంగా ఉండేలా జీవన విధానాన్ని అలవర్చే అంశాలపై అవగాహన కలిస్తూ క్యాలెండర్‌ను రూపొందించారు. అలాగే తడి, పొడి చెత్తను వేరుచేయడం, నీటిని పొదుపుగా వాడుకోవడం తదితర సూచనలను చేశారు. కార్యక్రమంలో పర్యావరణ, అటవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి పి.సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



బడికి దూరం.. గంగిరెద్దులతో సంచారం

బడిలో చదువుకోవాల్సిన ఓ బుడుతడు పాఠశాలకు దూరమై తమ కులవత్తిని నమ్ముకొని కాలం గడుపుతున్నాడు. పై చిత్రంలో కనిపిస్తున్న బాలుడి పేరు మహేశ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లావాసి. గంగిరెద్దులను ఆడిస్తూ సంచార జీవనం సాగించే తమకు కుటుంబ పోషణ భారమైందని బాలుడి తల్లి రాధిక వాపోయారు. ఉపాధి లేక గంగిరెద్దుల ఆటతో బతుకుతున్నామని వాపోయింది. బాలుడు గంగిరెద్దుతో శనివారం మండల పరిధిలోని నాస్కన్‌పల్లి శివారులో కనిపించాడు.

-బొంరాస్‌పేట

చెత్తశుద్ధి ఏదీ?





నవాబుపేట మండల కేంద్రంలో పేరుకుపోయిన చెత్తాచెదారం

▶ మొదటి పేజీ తరువాయి

కంపుకొడుతున్నాయి. క్షేత్రస్థాయిలో డంపింగ్ యార్డుల ఏర్పాటులో అవరోధాలు ఉన్నాయని అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థలాలు లభించక, కేటాయించిన ప్రాంతాల్లో చాలాచోట్ల రాళ్లురప్పలు ఉండడంతో వాటిని చదును చేసేందుకు కూలీలు ముందుకు రాకపోవడం తదితర కారణాలతో పనులు నత్తనడకనను తలపిస్తున్నాయి.

18 మండలాలకు 255 మంజూరు..

వికారాబాద్ జిల్లాలోని 18 మండలాలకు 255 డంపింగ్ యార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. కొత్తగా ఏర్పడిన కోట్‌పల్లి మండలంలో మంజూరు చేయలేదు. గ్రామజ్యోతి కార్యక్రమంలో భాగంగా యంత్రాంగం సేకరించిన వివరాల ప్రకారం జిల్లాలో ఎన్ని డంపింగ్ యార్డులు అవసరమవుతాయో ఆమేరకు సర్కార్ మంజూరు చేసింది. ఒక్కో దాని నిర్మాణానికి రూ. 1.62 లక్షలను కేటాయించింది. ఈ లెక్కన 255 డంపింగ్ యార్డులకు రూ. 3,84,97,369ను మంజూరు చేసింది. అయితే, ఇప్పటివరకు కేవలం 23 డంపింగ్ యార్డులు మాత్రమే పూర్తయ్యాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో 42 యార్డుల పనులు కొనసాగుతుండగా, ఇంకా 190 గ్రామాల్లో పనులు ఇంకా ప్రారంభం కాలేదంటే అధికారుల చిత్తశుద్ధి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. డంపింగ్ యార్డుల నిర్మాణం పూర్తయితే రిక్షాలను ఏర్పాటు చేసి చెత్తను సేకరించడానికి ఒక్కో రిక్షా నిర్వాహకుడికి నెలలో కనీసం 15 రోజుల పని కల్పించాలని ప్రభుత్వం భావించింది. ఒక్కో రోజుకు నిర్వాహకుడికి రూ.150 ఇవ్వాలనే విధివిధానాలను రూపొందించింది. ఇంటింటా చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు చేరవేసేందుకు కూలీలను కూడా ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం పంచాయతీలకు వెసులుబాటు కల్పించింది. అయితే, డంపింగ్ యార్డుల నిర్మాణం నత్తనడకన కొనసాగుతుండడంతో పలు గ్రామాల్లోని వీధులు చెత్తమయంగా మారాయి.

కలెక్టర్ ప్రత్యేకంగా నిధులిచ్చినా..

జిల్లాలోని ఆయా గ్రామాల్లో అధికంగా రాయితో (స్టోన్)తో కూడిన స్థలాలు ఉన్నాయి. వీటిలో డంపింగ్ యార్డుల ఏర్పాటునకు స్థలాలను కేటాయించడంతో తవ్వడానికి కష్టంగా ఉందని కూలీలు ముందుకు రావడంలేదని డంపింగ్ యార్డుల నిర్మాణంపై పలుమార్లు జరిగిన సమీక్షలో అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్‌కు డీఆర్‌డీఓ అధికారులు తెలిపారు. దీంతో జేసీబీతో పనులు చేయించడానికి ప్రత్యేకంగా ఒక్కో డంపింగ్ యార్డునకు అదనంగా రూ.15వేలు తన నిధుల నుంచి కలెక్టర్ 52 గ్రామాలకు నిధులు కేటాయించారు. జేసీబీలు కూడా తీయని విధంగా పలు గ్రామాల్లో పెద్దపెద్ద రాళ్లు విస్తరించి ఉన్నాయి. దీంతో గుంతలు తీయడానికి ఇబ్బందిగా మారింది. దీంతో డంపింగ్ యార్డుల నిర్మాణాల్లో జాప్యం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

మండలాల వారీగా డంపింగ్ యార్డుల మంజూరు ఇలా..

మండలం	పంచాయతీలు	మంజూరు	పూర్తయినవి	నిర్మాణంలో ఉన్నవి
బంట్వారం	18	17	1	1
బషీరాబాద్	16	11	1	0
బొంరాస్‌పేట్	26	26	0	3
ధారూరు	25	16	0	0
దోమ	21	12	1	1
దౌల్తాబాద్	20	20	0	0
కొడంగల్	20	18	0	0
కుల్కచర్ల	29	13	1	1
మర్పల్లి	19	19	8	0
మోమిన్‌పేట్	20	16	3	6
నవాబుపేట	21	17	5	9
పరిగి	22	06	0	1
పెద్దేముల్	25	14	0	0
పూడూరు	22	14	1	5
తాండూరు	25	22	0	1
వికారాబాద్	21	11	3	3
యాలాల	24	03	0	0

త్వరలో పూర్తి చేస్తాం

డంపింగ్ యార్డులకు పలు గ్రామాలలో కేటాయించిన స్థలాల్లో పెద్దపెద్ద రాళ్లు ఉన్నాయి. అంతేకాకుండా, భూమిలోపల కూడా రాళ్లు ఉండడంతో తవ్వడానికి కూలీలు ముందుకు రావడంలేదు. జేసీబీలతో కూడా పనులు కావడం లేదు. దీంతో డంపింగ్‌యార్డుల నిర్మాణంలో జాప్యం జరుగుతుంది. సాధ్యమైనంత త్వరగా డంపింగ్ యార్డులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

–జాన్సన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

ఆర్టీసీని లాభాలబాట పట్టిస్తాం

పరిగి: బడ్జెట్‌లో ఆర్టీసీకి రూ. 1000 కోట్లు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పరిగితో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్‌తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 57 లక్షలతో పరిగి బస్ స్టేషన్ విస్తరణ పనులు, వ్యవసాయ మార్కెట్‌లో కందుల కొనుగోలు కేంద్రం, మిట్టకోడూర్‌లో రూ. 32 లక్షలతో పెద్దచెరువులో మిషన్ కాకతీయ పనులను ప్రారంభించారు. 20 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిగి బస్‌స్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వాల్లో ఎప్పుడూ లేనివిధంగా టీఆర్‌ఎస్ హయాంలో సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. రూ. 61 కోట్లతో 97 డిపోల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. రంగారెడ్డి రీజియన్‌లోని డిపోల్లో రూ. 11.39 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీని లాభాలబాట పట్టించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందుకోసం 1000 కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. రంగారెడ్డి రీజియన్‌కు 110 కొత్త బస్సులు అందించామని చెప్పారు. పరిగి బస్‌స్టేషన్ విస్తరణ పనుల కోసం స్థానిక ఎమ్మెల్యే రూ. 28.5 లక్షల నిధులు కేటాయిస్తే దానికి సమాన నిధులు ప్రభుత్వం కేటాయించిందన్నారు. మొత్తం రూ.57 లక్షలతో విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో 1260 చెరువులు మిషన్ కాకతీయలో భాగంగా పునరుద్ధరిస్తున్నామని, దీని కోసం సర్కార్ రూ. 480 కోట్లు వెచి ్చస్తోందని తెలిపారు. ఆర్టీసీలో లాంగ్ సర్వీసులు, ఏసీ బస్సులతో లాభాలు ఉండగా, పల్లెవెలుగు రూట్లతో నష్టాల్లో ఉన్నాయని తెలిపారు. అయినా, ప్రజాసంక్షేమంలో భాగంగా పల్లె వెలుగులు కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.



కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

ఏ అవసరం ఉన్నా నేరుగా కలవండి

అనంతరం జిల్లా కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం ఉన్న నేరుగా తనను కలవాలని, నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రూ.57లక్షలతో పరిగి బస్‌స్టేషన్ విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అదనంగా ప్లాట్‌ఫారాలు, స్త్రీ, పురుషులకు వేర్వేరుగా మూత్రశాలలు, మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తామన్నారు. తన కోటా నుంచి రూ. 28.5 లక్షల నిధులు కేటాయించానని తెలిపారు. పరిగిలో గతేడాది పూర్తయిన 220 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభించాలని ఆయన మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్‌ఎం యాదగిరి, ఆర్డీఓ విశ్వనాథం, డీసీసీబీ జిల్లా మేనేజర్ శివారెడ్డి, మార్కెఫెడ్ ఎండీ జ్యోతి, డీసీఎమ్మెస్ పరిగి మేనేజర్ శ్యాంరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఎస్పీ పద్మమ్మ, సరోజ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మీర్‌మహమూద్‌అలీ, వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్ విజయమాల, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ వెంకటరంగా, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల మహేష్‌రెడ్డి, కొప్పుల నాగిరెడ్డి, తహసీల్దార్ అబీద్‌అలీ, ఆర్‌ఐ కిరణ్, డీఎం మోహన్‌రావ్, నార్మాక్స్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు

చాంద్రాయణగుట్ట: పాతబస్తీలో సీసీ కెమెరాల ద్వారా దక్షిణ మండలం పోలీసులు నేరాలను నివారిస్తున్న తీరును రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డి నేతృత్వంలోని ఇన్‌స్పెక్టర్లు దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణతో సమావేశమయ్యారు. స్టేషన్ల వారీగా ఎన్ని సీసీ కెమెరాలు ఉన్నాయి.. వాటి పనితీరు.. తదితర అంశాలపై డీసీపీ వివరించారు. అనంతరం శాలిబండ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం

శంషాబాద్: హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న ఓ విద్యార్థి కనిపించకుండాపోయిన సంఘటన ఆర్‌జీఐ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూర్ మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మన్నెపురెడ్డి కుమారు తిరుమల్లేష్(14) శంషాబాద్ పట్టణంలోని ఇన్ఫాంట్ జీసెస్ ప్రైవేటు పాఠశాలలో 7వ తరగతి చదువుతూ పాఠశాల హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈ నెల 4న హాస్టల్‌లో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లిన తిరుమల్లేష్ తిరిగి రాలేదు. హాస్టల్ వార్డెన్ సమాచారం మేరకు తిరుమల్లేష్ కుటుంబ సభ్యులు శనివారం ఆర్‌జీఐ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరో సంఘటనలో వృద్ధురాలు...

వృద్ధురాలు అదృశ్యమైన ఆర్‌జీఐ పోలీస్‌స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది. కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం మోదుముడి గ్రామానికి చెందిన గమ్మిడి నాంచారమ్మ(62) నాలుగేళ్లుగా మండలంలోని ఉట్‌పల్లి గ్రామంలో ఉన్న మనవడి ఇంట్లో ఉంటోంది. గత నెల 25న పట్టణంలోని మధురానగర్‌లో ఉండే మరో బంధువు ఇంటికి వెళ్లింది. 27న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లింది. అప్పట్నుంచి తిరిగి రాకపోవడంతో ఆర్‌జీఐ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


తిరుమల్లేష్ (ఫైల్)


నాంచారమ్మ (ఫైల్)

తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ


విరిగిపోయిన ఇంటి తాళం


దొంగ పగులగొట్టిన బీరువా

తుర్కయంజాల్: ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను హడలెత్తిస్తున్నారు. తాజాగా శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాగన్నగూడ సూరజ్‌నగర్ కాలనీ ఫేజ్–2లో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. సూరజ్ నగర్ కాలనీ ఫేజ్–2లో ఉండే శ్రావణ్‌కుమార్ వృత్తిరీత్యా ఆర్టీసీ డ్రైవర్. శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శ్రావణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి సుచిత్ర వద్ద గల బంధువుల ఇంటికి వెళ్లాడు. గమనించి దొంగలు శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. శబ్ధం రావడంతో ఎదిరింట్లో ఉన్న మహిళకు మెళకువ వచ్చి ఫోన్‌లో పక్కింటి వారికి సమాచారం ఇచ్చింది. వారు స్థానిక పోలీస్ పెట్రోలింగ్ వాహనానికి ఫోన్ చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు దొంగను పట్టుకోవడానికి ఇంట్లోకి దూకగా శబ్దం గ్రహించిన దొంగ గోడపైనుండి బయటకు దూకి పారిపోయాడు. సమాచారం అందుకున్న శ్రావణ్‌కుమార్ ఇంటికి వచ్చి చూడగా బీరువా పగులగొట్టి ఉంది. 3 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

బంట్వారం: కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తున ఓ బండల ఇల్లు తగలబడింది. వివరాలిలా ఉన్నాయి. మహబూబ్ గత కొంతకాలం కిందట రోడ్డు పక్కన బండల ఇల్లు నిర్మించుకున్నాడు. అందులోనే టీ కొట్టు నడుపుకునే వారు. ఇటీవల వారు హోటల్ నడపడం మానేశారు. శనివారం ప్రమాదవశాత్తున తాళం వేసి ఉన్న ఇల్లు తగుల బడింది. మంటలు చెలరేగడంతో స్థానికులు నీళ్లు చల్లి అదుపులోకి తెచ్చారు. పొలం దగ్గర పనిచేస్తున్న మహబూబ్‌కు సమాచారం అందడంతో ఆందోళనతో అక్కడికి చేరుకున్నారు. వికారాబాద్ ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేసి విషయం చెప్పగా ఫైరింజన్ ఘటనా స్థలానికి వచ్చింది. అప్పటికే గ్రామస్తులు మంటలను అదుపులోకి తీసుకురాగా ఫైర్ సిబ్బంది నిప్పు రవ్వలను చల్లార్చారు. వ్యవసాయ పని ముట్లు, హోటల్ సామగ్రి, బండలు, ఇంటి కలప పూర్తిగా దగ్ధమైందని రూ.2 లక్షలకు పైగానే నష్టం వాటిల్లిందని బాధితుడు మహబూబ్ తెలిపారు. ప్రమాదంపై తహశీల్దార్ బుచ్చయ్యకు ఫోన్‌లో సమాచారం అందించినట్లు బాధితుడు తెలిపారు. అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని బాధిత కుటుంబం కోరుతుంది.


మంటలు చల్లార్చుతున్న ఫైర్ సిబ్బంది

ఖానాపూర్‌లో హుండీ చోరీ


పగలగొట్టి పక్కన పడేసిన హుండీ

మణికొండ: గండిపేట మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో గుర్తుతెలియని దుండగులు హుండీ చోరీకి పాల్పడ్డారు. రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి పూజారి ఆలయం మూసి వెళ్లగా అదను చూసి దాన్ని దేవాలయంలో నుంచి తీసుకెళ్లారు. హుండీ పగలగొట్టి అక్కడే పడేసి వెళ్లారు. చోరీపై గ్రామస్తులు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి దొంగలను పట్టుకుంటామని పేర్కొన్నారు. హుండీలో రూ. 5వేల వరకు డబ్బు ఉండవచ్చని పూజారి పేర్కొన్నారు.

మరో మిల్లుకు అంటుకున్న మంటలు

నందిగామ(షాద్‌నగర్): నందిగామ పారిశ్రామిక వాడ అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలోని తుల్జాభవాని కాటన్ మిల్లులో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో టన్నులకొద్దీ పత్తి దగ్ధం కావడంతో లక్షల్లో నష్టం జరిగిందని యజమానులు వాపోతున్నారు. శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో పత్తి మంటలు పూర్తిగా ఆరకపోవడంతో దగ్గర్లోనే ఉన్న మరో మిల్లులో శనివారం ప్రమాదం జరగడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అగ్ని ప్రమాద విషయం షాద్‌నగర్‌లోని ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనాస్థలానికి చేరి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మిల్లులో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని నిర్వాహకులు తెలిపారు. మంటలను అదుపులోకి తెచ్చేలోపే మరింత వ్యాపించాయని వాపోయారు. లక్షల రూపాయల విలువైన పత్తి కాలిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.


మంటల్లో కాలిపోతున్న పత్తి

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

ధారూరు: అక్రమంగా ఇసుకను తరలించేందుకు ప్రయత్నిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని గట్టెపల్లి గ్రామానికి చెందిన బక్కారెడ్డి తన ట్రాక్టర్‌లో అడవిలోంచి అక్రమంగా తీసుకొచ్చి ఇంటి వద్ద భద్రపరిచాడు. పోలీసులకు అందిన సమాచారం మేరకు శనివారం సిబ్బందితో వెళ్లిన ఎస్సై ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ, పోలీసులు కలిసి ఉమ్మడిగా అక్రమ ఇసుక రవాణాను అరికడుతున్నామని, ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి


మృతిచెందిన నర్సింహులు

కొందుర్గు: విద్యుదాఘాతంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జిల్లేడ్‌చౌదరిగూడ మండలం గుంజల్‌పహాడ్‌లో చోటుచేసుకుంది. జిల్లేడ్‌చౌదరిగూడ ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శనివారం ఉదయం బీసా నర్సింహులు(35) కరెంటు వైర్ ఎర్తిం గ్ వల్ల ఇంటికి షార్ట్ సర్క్యూట్ వస్తుందని గమనించి వైర్లు తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో నర్సింహులు విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం ప్రైవేటు వాహనంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి కుమారుడు చంద్రకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మతిస్థిమితం లేని వ్యక్తి... తల్లిదండ్రులకు చెంతకు


భీమేష్‌ను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

శంకర్‌పల్లి: మతిస్థిమితం లేని యువకుడిని పట్టుకుని శంకర్‌పల్లి పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శంకర్‌పల్లి సీఐ కె.శశాంక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామ శివారులో ఒక వ్యక్తి మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడు. గ్రామస్తులు శనివారం పోలీసులకు సమాచారం అందించారు. సీఐ శశాంక్‌రెడ్డి వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి వివరాలు సేకరించారు. అతడి పేరు సాన భీమేష్(18), తండ్రి పేరు గడిలింగప్ప, వారిది బళ్లారి జిల్లా బాణపూర్ అని తెలుసుకున్నాడు. దీంతో పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌కు రాగా మతి స్థిమితం లేని వ్యక్తిని వారికి అప్పగించారు. మూడు రోజుల క్రితం ఇంట్లో నుంచి వచ్చాడని వారు తెలిపారు.

హన్మాపూర్ సర్పంచ్ అరెస్ట్


సర్పంచ్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

పెద్దేముల్: హన్మాపూర్ సర్పంచ్‌ను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఉన్న లోంకా నర్సింహులు నెల రోజుల క్రితం ప్రేమ జంట విషయంలో గ్రామంలో పంచాయతీ పెట్టారు. పంచాయతీ పెద్దగా కొనసాగారు. అయితే యువకుడు అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుడి మృతికి కారణం సర్పంచేనని యువకుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. నాటి నుంచి తప్పించుకు తిరుగుతున్న సర్పంచ్‌ను శనివారం అరెస్టు చేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.6/13.1

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్మ్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

నిరుద్యోగులకు కోచింగ్ సెంటర్లు

- రూ.30 కోట్లతో గ్రంథాలయాల అభివృద్ధి
- జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ శోభారాణి



అసంపూర్తి భవనాన్ని పరిశీలిస్తున్న శోభారాణి, అధికారులు

వికారాబాద్,తాండూరు: నిరుద్యోగ అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బొబ్బిలి శోభారాణి తెలిపారు. శనివారం పట్టణంలోని గ్రంథాలయాన్ని ఆమె సందర్శించారు. అసంపూర్తిగా గ్రంథాలయ భవన నిర్మాణ పనులను ఏఈలు శ్రీనివాస్, లక్ష్మణ్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం శోభారాణి విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్, తాండూరు పట్టణాలలోని గ్రంథాలయాలలో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఖాతాలో రూ. 30 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి రూ. 50 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉందన్నారు. జిల్లాలో మొత్తం 18 గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. చాలా చోట్ల గ్రంథ పాలకులు లేక పోవడంతో పాఠకులకు మెరుగైన సేవలు అందడం లేదన్నారు. అంతే కాకుండా శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాలను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ జరుగుతోందన్నారు. శుక్రవారం జిల్లా పాలక మండలి సమావేశంలో ఈ విషయమై చర్చించామన్నారు. గ్రంథాలయాల భవనాల మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, విద్యుత్ పనులను ఆరు నెలల వ్యవధిలో చేపడుతున్నామన్నారు. అందుకు సంబంధించి జిల్లాలో ఉన్న గ్రంథాలయాలను టీఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ శాఖ అధికారులు పరిశీలించి పనుల కోసం సర్వే చేస్తున్నారన్నారు. మారుతున్న విద్య ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుకునేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సహకారంతో సరస్వతీ నిలయాలకు కొత్త కళ తీసుకువస్తామని తెలిపారు. శోభరాణి వెంట గ్రంథ పాలకుడు కిష్టప్ప, స్థానిక నాయకులు సంజీవరావు తదితరులున్నారు.

కందకాలతో పంటలకు రక్షణ

ధారూరు ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో డీఎఫ్‌ఓ తనిఖీ



ధారూరు రేంజ్ కార్యాలయంలో ఫారెస్టు బీట్ల మ్యాప్‌ను పరిశీలిస్తున్న డీఎఫ్ఓ శ్రీలక్ష్మి

ధారూరు: ధారూరు ఫారెస్టు రేంజ్ కార్యాలయాన్ని జిల్లా అటవీశాఖ అధికారి శ్రీలక్ష్మి తనిఖీ చేశారు. రేంజ్ పరిధిలో జరుగుతున్న కందకాల తవ్వకాల గురించి రేంజ్ ఆఫీసర్ సీహెచ్ వెంకటయ్యగౌడ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 90 కిలోమీటర్ల మేర అడవి చుట్టూ కందకాలను తవ్వించే పనులు కొనసాగుతున్నాయని రేంజర్ తెలిపారు. ప్రస్తుతం దోర్నాల్ బీట్, అల్లాపూర్ బీట్‌లలో పనులు జరుగుతున్నట్లు చెప్పారు. స్వచ్ఛందంగా రైతులు సహకరించేందుకు వస్తున్నారని, కందకాల తవ్వకాల వలన అడవి పక్కనే ఉన్న పంట పొలాలకు అడవి పందులు, ఇతర జంతువుల బెడద ఉండదని రైతులే అంగీకరిస్తున్నారని డీఎఫ్ఓ పేర్కొన్నారు. అనంతరం డీఎఫ్ఓ రేంజ్ పరిధిలోని బీట్లలో అడవిని కబ్జా చేసిన రైతులకు సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించారు. అల్లాపూర్‌లో కందకాల తవ్వకాన్ని పరిశీలించిన డీఎఫ్ఓ ధారూరు ఫారెస్టు రేంజ్ పరిధిలోని అల్లాపూర్ ఫారెస్టు బీట్‌లోని అడవిని, అక్కడి ప్రాంతంలో తవ్వుతున్న కందకాలను ఆమె పరిశీలించారు. బీట్ పరిధిలో ఉన్న 12 కిలోమీటర్ల పరిధిలో శనివారం సాయంత్రం వరకు 4 కిలోమీటర్ల కందకాలను తవ్వారు. తవ్విన కందకాల నిర్ణీత కొలతల ప్రకారం తవ్వించారా లేక తక్కువ, ఎక్కువగా ఉన్నాయా అనేది పరిశీలించారు. రైతులు కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకుని అందులో మొక్కలు నాటేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు డీఎఫ్ఓ చెప్పారు. ఇక్కడ రెండు రోజుల్లో కందకాల తవ్వకం పూర్తవుతుందని ఆమె వివరించారు. డీఎఫ్ఓ వెంట రేంజర్‌తో పాటు బీట్ ఆఫీసర్ మొయినుద్దీన్ ఉన్నారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	170	190

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



మహిళలకు రక్షణ కవచం షీ టీమ్



బహుమతులను ప్రదానం చేస్తున్న డీసీపీ సలీమా


నాగోలు: విద్యార్థినులు తమను తాము రక్షించుకుంటూ జీవిత లక్ష్యం సాధించుకోవాలని రాచకొండ షీటీమ్ అడిషనల్ డీసీపీ సలీమా అన్నారు. శనివారం రామంతాపూర్ మెగా మహిళా జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు నాగోలులోని నిమంత్రణ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ విద్యార్థినులకు రక్షణ కవచంగా షీటీమ్ పనిచేస్తుందన్నారు. మెగా ఓమేగా విద్యాసంస్థల చైర్మన్ నాగం మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ కసిరెడ్డి మాలతిరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఏదైనా సాధించగలరని, సమయాన్ని వృథా చేయకుండా తమ లక్ష్యానన్ని సాధించుకుని కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య, కార్యదర్శి సీతారాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాషన్ షో, ఆటపాటలు ఆకట్టుకున్నాయి.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

అధికారులు పద్ధతి మార్చుకోవాలి

- వ్యవసాయ సబ్సిడీ పరికరాలేవీ?
- ఉపాధి కూలీల, మరుగు దొడ్ల బిల్లులు రావా?
- అధికారులను నిలదీసిన సభ్యులు


మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి


హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

నవాబుపేట: అధికారులు పద్ధతి మార్చుకోవాలి. మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశానికి రాని అధికారులు ప్రజలు ఏం మేలు చేస్తారని జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పాండురంగారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. వ్యవసాయ కార్యక్రమాలపై వివరించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యయ్య అన్నారు. ఆ శాఖనుంచి ఎవరూ రాకపోవడంతో పశువైద్య శాఖను ఆదేశించారు. జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ, ఆర్‌టీసీ, వ్యవసాయ, ఎక్సైజ్, పరిశ్రమలు, తదితర శాఖల అధికారులు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వరకు కలెక్టర్‌కు ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇది కేవలం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఈ విషయంపై ఉన్నతాధికారులను నిలదీసామని ఆయన తెలిపారు. అనంతరం సర్పంచ్ భీంరెడ్డి కల్పించుకుని కేజీబీవీలో విద్యార్థులకు కనీస వసతులు కూడా లేవని, ఏడాది కావస్తున్నా నూతన భవన నిర్మాణాన్ని పూర్తిచేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్పందించిన ఎంపీడీఓ విషయాన్ని కలెక్టర్, డీఈఓకు ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామీణాభివృద్ధిపై ఈఓ ఆర్‌డీ అనిత వివరిస్తుండగా స్పందించిన పలు గ్రామాల సభ్యులు తాము పన్నులు వసూలు చేసి ఎస్‌టీఓలో జమ చేస్తే ఆ డబ్బులు మళ్లీ తీసుకోవడానికి ఫ్రీజింగ్ పెడుతున్నారు. దాదాపు 800 మంది ప్రజల పేర్లు రేషన్ కార్డుల్లో మిస్సయ్యాయని, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, భీంరెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. అక్నాపూర్‌లో అంగన్‌వాడీ ఆయా పోస్టు ఖాళీగా ఉందని, ఈ నెల 11 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూపర్‌వైజర్ రేవతి తెలిపారు. దీంతో స్పందించిన సర్పంచ్‌లు నర్సమ్మ, భీంరెడ్డి కడ్చర్లలో టీచర్, ఆయాలు ఇద్దరు లేక సెంటర్ మూతపడిందని, పిల్లలు ఉన్న చోట టీచర్, ఆయాను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు. స్పందించిన సీడీపీఓ మల్లేశ్వరమ్మ కలెక్టర్, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారికి లెటర్ పంపి నియమించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్తయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు, ఎంఈఓ గోపాల్, ఈఓఆర్‌డీ అనిత, వైస్ ఎంపీపీ సుజాత, సీడీపీఓ మల్లేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు పరమేష్, కొండరెడ్డి, శోభరాణి, నర్సింలు, సర్పంచ్‌లు భీంరెడ్డి, జంగయ్య, నర్సింలు, తిరుపతిరెడ్డి, రాములు, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని స్త్రీ శక్తి భవనం



మర్పల్లి: మండల కేంద్రంలో రూ.25 లక్షలతో నిర్మించిన స్త్రీ శక్తి భవన నిర్మాణం పనులు పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు ప్రాంభానికి నోచుకోవడంలేదు. దీంతో భవనం నిరూపయోగంగా మారింది. ఇంతకు ముందు నిర్మించిన భవనం చిన్నదిగా ఉండడంతో మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి స్త్రీ శక్తి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పొదుపు సంఘాల సభ్యులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

న్యూస్ బాక్స్

స్పందించి.. నిర్మిస్తున్నారు

సాక్షి ఎఫెక్ట్..


మురుగు కాల్వ పనులు చేస్తున్న దృశ్యం

మోమిన్‌పేట: గత నెల 12న సాక్షిలో వచ్చిన వాట్సాఫ్ ఫొటో వార్తకు పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. జిల్లా టాబ్లాయిడ్‌లో మురుగు కాల్వ మరమ్మతులకు రావడంతో చెత్తాచెదారంతో నిండి నీరంతా నిలువ ఉండి దుర్వాసన వస్తుందని, చుట్టూపక్కల నివాసుతులు ఆందోళన వ్యక్తంచేశారని సాక్షిలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు మురుగు కాలువ నిర్మాణ పనులు చేపట్టారు.

దాతృత్వం చాటిన విద్యార్థి


అన్నం పొట్లం ఇస్తున్న విద్యార్థి

అనంతగిరి: మండలంలోని ధన్నారంలో యజ్ఞ ఆశ్రమం తరుపున స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో 200 మందికి అన్నదానంలో భాగంగా ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఓ విద్యార్థి మతిస్థిమితం లేని వ్యక్తికి అన్నం పొట్లం ఇచ్చి, తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

అభివృద్ధిలో భాగస్వామ్యమవుదాం


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీడీఓ శైలజరెడ్డి

మోమిన్‌పేట: మండలాల అభివృద్ధిలో అందరం భాగస్వాములం అవుదామని ఎంపీడీఓ శైలజరెడ్డి అన్నారు. నూతనంగా కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్‌కు కలెక్టరేటులో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

బాట కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

నవాబుపేట:

ప్రభుత్వ నక్ష బాటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు తిమ్మరెడ్డిపల్లి గ్రామస్తులు శనివారం ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుంచి మీనపల్లి కాలన్‌కు వెళ్లేందుకు సర్వే నంబర్ 456లో నుంచి నక్ష బాట ఉందన్నారు. దాన్ని ఒక రియల్ ఏస్టేట్ వ్యాపారి అక్కడ భూమి కొనుగోలు చేసి నక్షబాటను కూడా కబ్జా చేసి వారి పొలంలో కలుపుకొన్నాడన్నారు. తద్వారా ఆ చుట్టు పక్కల పొలాల రైతులకు బాటలేకుండా పోయిందన్నారు. ఈ విషయమై తాము వారిని అడిగితే బెదిరిస్తున్నారని వారు తహసీల్దార్ చిన్నఅప్పలనాయుడుతో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎస్‌వీ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేశం, రవీందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కందులు కొనాలి



మర్పల్లి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిలో రెండు వారాల కిందట ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు చేయడంలేదు. దీంతో రైతులు కందులు విక్రయించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన కొనుగోళ్లు చేయకపోవడంతో వ్యాపారులు రూ.4,500లకే కొనుగోలు చేస్తున్నారు.

- సాయన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి



మర్పల్లి: ఆదర్శపాఠశాల సమీపంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన బస్‌షెల్టర్ ఏర్పాటుచేయాలి. ప్రతిరోజు వివిధ గ్రామాల నుంచి సుమారు 750 మంది విద్యార్థులు ఈ పాఠశాలకు వస్తున్నారు. పాఠశాల సమీపంలో బస్‌షెల్టర్ లేక రెండు కిలోమీటర్లు నడిచి రావాల్సి వస్తోంది. దీంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారింది. బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి.

- మజార్, టీఆర్ఎస్ విద్యార్థి విభాగం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వికారాబాద్ | ఆదివారం | జనవరి | 7 | 2018 సాక్షి

ఆల్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతగిరి(వికారాబాద్): ఆల్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి, జిల్లా అధ్యక్షుడు ఎంఏ.హలీమొద్దీన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆరిఫ్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ. నసీరొద్దీన్, కార్యదర్శులు నైమత్, యూనస్, హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఉమర్ జలీల్

ఉన్నత పాఠశాలలను సందర్శించిన జిల్లా పర్యవేక్షణ కమిటీ

ధారూరు(వికారాబాద్): జిల్లా విద్యా పర్యవేక్షణ కమిటీ ధారూరు మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో శనివారం పర్యటించింది. ధారూరు, బంటారం ఎంఈఓలు బాబుసింగ్, పీ.చంద్రప్పలు, జిల్లా సెక్టోరల్ అధికారి జీ.రవి, సభ్యులు బీ.అశోక్ మండలంలోని నాగారం, తరిగోపుల, కేరెళ్లి ఉన్నత పాఠశాలలతో పాటు ధారూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. కలెక్టర్, జిల్లా విద్యాధికారులు కలిసి నియమించిన ఈ విద్యా పర్యవేక్షణ కమిటీ అన్ని పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను, కావాల్సిన వసతులను తెలుసుకుంది. ఈ పరిశీలనలో ఎఫ్ఏ1, ఎఫ్ఏ2, ఎస్ఏ1, ప్రగతి పత్రాలను, మూల్యాంకణ పత్రాలను పరిశీలించి ఆయా పాఠశాలల హెచ్ఎంలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థుల దత్తత, ప్రాజెక్టు పనులు, పుస్తక సమీక్షలు, త్రీ ఆర్స్, ప్రత్యేక తరగతుల నిర్వాహణ తదితర వాటిని పరిశీలించారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి హెచ్ఎంలకు తగిన సలహాలు, సూచనలు చేశారు.


కేరెళ్లిలో హెచ్ఎంతో మాట్లాడుతున్న జిల్లా విద్యా పర్యవేక్షణ కమిటీ సభ్యులు



టవర్‌పై దీపంలా..

అరే.. ఇదేదో పొడువాటి స్తంభంపై వెలుగుతున్న గుండ్రని దీపంలా ఉందే.. అన్నట్లుగా భానుడు అస్తమించే సమయంలో ఇలా టవర్‌పై దీపంలా కనిపించాడు. సంక్రాంతి పండగ రోజుల్లో సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉదయం, సాయంత్రం వేళల్లో పెద్దగా కనిపిస్తాడు. తాండూరు పట్టణ శివారులోని రాజీవ్ గృహకల్ప వద్ద ఉన్న టవర్‌పై సూర్యుడు ఎరుపు రంగుతో దీపంలా కనిపించిన ఈ దృశ్యాన్ని సాక్షి క్లిక్‌మనిపించింది.

– తాండూరు:

ఎంత చెప్పినా చెవికెక్కదా?

- యథేచ్ఛగా నాపరాయి సుద్ద పారబోత
- రోడ్డు పక్కనే వ్యర్థాలు
- పట్టించుకోని వ్యాపారులు, అధికారులు
- అనారోగ్యంపాలవుతున్న స్థానికులు


గోపనపల్లి సమీపంలో రోడ్డు పక్కన వేసిన సుద్ద పౌడర్


కరన్‌కోట్ రోడ్డు వెంట నాపరాతి వ్యర్థాలు

కరన్‌కోట్(తాండూరు): తాండూరుకు దేశంలోనే గనుల ఖిల్లాగా పేరుంది. మరోవైపు ఢిల్లీ తర్వాత తాండూరులోనే కాలుష్యం అధికం అని గణాంకాలు చెబుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఇక్కడి నాపరాతి వ్యాపారులు మాత్రం తమ పంథాను మార్చుకోవడం లేదు. తాండూరులో కాలుష్యం జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా రోడ్లు, పొలాలు, జనవాసల మధ్య ఎక్కడపడితే అక్కడ నాపరాతి వ్యర్థాలు పారవేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. మండలంలోని ఓగీపూర్, కరన్‌కోట్, మల్కాపూర్, కోటబాస్పల్లి గ్రామాల్లో వందల ఎకరాల్లో గనులు విస్తరించి ఉన్నాయి. తాండూరు, యాలాల మండలాలతో పాటు పట్టణ పరిసరాల్లోని వెయ్యికిపైగా పాలీషింగ్ మిషన్లు ఉన్నాయి. ఇక్కడ మిగిలిన నాపరాయి సుద్దలాంటి వ్యర్థాలను పారబోసేందుకు అనువైన ప్రదేశం లేకపోవడంతో పరిశ్రమల యాజమానులు ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడబడితే అక్కడ పారబోస్తున్నారు. తాండూరు–కరన్‌కోట్, తాండూరు– చించోళి అంతరాష్ట్ర రహదారి పక్కన వ్యర్థాలు గుట్టలుగా పేరుకపోయాయి. వ్యర్థాలతో వెలువడుతున్న దుమ్ము కాలుష్యంలో స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఫలితంగా చర్మ, ఊపిరితిత్తులు, శ్వాశకోశ సంబంధిత వ్యాధులతో సతమతమతున్నారు. రోజు కూలిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఆస్పత్రులపాలై ఆర్థికంగా నష్టపోతున్నారు. సంబంధిత అధికారులు కాలుష్యంపై దృష్టి సారించి వ్యర్థాల పారబోయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నాలాలు కబ్జాచేస్తే చర్యలు తప్పవు

జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి

పూడూరు(పరిగి): నాలాలు కాబ్జాచేస్తే ఊరుకునేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని గోల్ఫ్ కోర్సులో నాలాను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురాతన నాలాలు కబ్జాగాని, మూసివేయడంగాని చేయరాదన్నారు. నాలా ఉన్నది ఉన్నట్లుగా వదిలేసి పనులు చేసుకోవాలన్నారు. అనంతరం గోల్ఫ్ కోర్సు ప్రహరీలో ఉన్న సర్వే నెంబర్ 80లో 20.21 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆమె పరిశీలించారు. ప్రభుత్వ భూముల జోలికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ అనుమతులకు విరుద్ధంగా పనులు చేస్తే కూల్చివేస్తామని జిల్లా పంచాయతీ అధికారి మాజిద్ గోల్ఫ్ కోర్టు సిబ్బందికి సూచించారు. అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే ఊరుకునేదిలేదన్నారు. డీటీసీపీ లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. గోల్ఫ్ కోర్సు సిబ్బంది నాలా వెళ్లే ప్రాంతంలో మార్కింగ్ వేయించారు. జేసి వెంబడి వికారాబాద్ ఆర్డీఓ విశ్వనాథం, పూడూరు తహసీల్దార్ కిషన్, ఈఓఆర్డి జయరాం, పంచాయతీ కార్యదర్శి సురేష్‌గౌడ్, తదితరులు ఉన్నారు.


నాలా వెళ్లే ప్రాంతంలో మార్కింగ్ ఇచ్చిన దృశ్యం



ఆధునిక మంచె

బొంరాస్‌పేట: బుర్రకో బుద్ధి.. అన్నట్లు పురాతన కాలంలో పొలం వద్ద పంట కాపలాకోసం నివాసం ఏర్పాటు చేసుకునే మంచె సంచార మంచెగా మారింది. మండల పరిధిలోని చిల్మల్‌మైలారం శివారులోని ఓ రైతు తన వేరుశనగ పంట వద్ద కాపలా కోసం తన ట్రాక్టరునే మంచెగా మార్చాడు. ట్రాక్టరులోనే నీడను తయారు చేసుకొని అందులేనే ఉంటున్నాడు. ఈ ఆధునిక ఆలోచనను చూసి ఇరుగు పొరుగు రైతులు ముక్కున వేలేసుకుంటున్నారు.

టీడీపీని పల్లెపల్లెకు విస్తరించాలి

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ

తాండూరు: తెలుగుదేశం పార్టీని పల్లెపల్లెకు విస్తరించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వినోద్‌జైన్‌కు సూచించారు. శనివారం హదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్ట్ భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి హోదాలో తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ వినోద్‌జైన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రమణ వినోద్‌జైన్‌తో మాట్లాడారు. తాండూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజుగౌడ్ నెతృత్వంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు.



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు రమణతో వినోద్‌జైన్

దేశంలోనే తెలంగాణ నంబర్ వన్

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు

శేరిలింగంపల్లి :

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బెల్ ఎంఐజీ కాలనీలో సుమారు రూ. 7 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మంజీర పైపులైన్, ఇతర అభివృద్ధి పనులకు ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి శనివారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మిషన్ కాకతీయ, విద్యుత్, లా అండ్ ఆర్డర్, ఐటీ తదితర రంగాలు అభివృద్ధి అగ్ర భాగాన ఉన్నాయని వివరించారు.హైదరాబాద్ నగరంలో రూ.250 కోట్లతో చెరువులు, కుంటలను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను అభివృద్ధి చేశామని, ఇక నగరంలోని చెరువులను ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. చెరువుల చుట్టు వాకింగ్ ట్రాక్, పార్కుల అభివృద్ధి డ్రైనేజీ మళ్లించి అవసరమైత్ ఎస్‌టీపీ ప్లాంట్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి చేసిన చెరువులను స్థానిక కాలనీ సంఘాలకు అప్పగించన్నునట్లు వివరించారు. అదే విధంగా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మన కూరగాయల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే 50 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. రైతుల నుంచి నేరుగా కూరగాయలను కొనుగోలు చేసి వినియోగదారులకు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. శేరిలింగంపల్లి పరిధిలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ, జోనల్ కమిషనర్ హరిచందనను కోరారు. ఇటీవల కాలంలో వ్యాధుల బారిన పడిన పది మందిలో ఐదు మంది క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీనగర్ డివిజన్ అభివృద్ధికి వి. సింధుఆదర్శ్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బెల్ ఎంఐజీ కాలనీలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని, అదే విధంగా కాలనీలోని సాయిబాబా, ఇతర మందిరాలను కాపాడుతామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, అంజయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పనాగేష్ యాదవ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు సపానదేవ్, ఆదర్శ్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బెల్ ఎంఐజీ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు

నేటి అయుత ధర్మదీక్షను విజయవంతం చేయండి

మోమిన్‌పేట(వికారాబాద్): సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన అయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగ సంఘం(టీఎస్‌సీపీఎస్‌యూ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. సీపీఎస్ రద్దును నిరసిస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉద్యమించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పాతపింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టే వరకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని సూచించారు.

5కే రన్‌కు విశేష స్పందన

యాలాల: ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 5కే రన్‌కు విశేష స్పందన లభించింది. మండలంలోని లక్ష్మీ నారాయణపూర్ చౌరస్తాలోని వివేకానంద విగ్రహం నుంచి తాండూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఈ రన్‌ను బీజేపీ నాయకుడు, ఎన్ఆర్ఐ పటేల్ రవిశంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నారెడ్డి, కార్యదర్శి కమల్‌రెడ్డి, బీజేపీ నాయకులు బాలేశ్వర్‌గుప్తా, బీజేపీ జిల్లా కార్యదర్శి హన్మంతు, డీసీసీబీ డైరెక్టర్ రవీందర్ తదితరులు ఉన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పటేల్ రవిశంకర్

8న వికారాబాద్‌లో ప్రజావాణి

అనంతగిరి(వికారాబాద్): పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జేసీ సంధ్యారాణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ పాల్గొంటారని ఆమె చెప్పారు. జిల్లా స్థాయి అధికారులు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని ఈ సందర్భంగా జేసీ సంధ్యారాణి సూచించారు.

షిరిడీ ఆలయ చైర్మన్‌గా లింగయ్య

హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్‌గా డాక్టర్ కె.లింగయ్య ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత చైర్మన్‌గా ఉన్న బి.వెంకటయ్య, జాయింట్ సెక్రటరి–3 ఎం.సాయికుమార్ పదవీ కాలం సంవత్సరం పూర్తి కావడంతో నూతన చైర్మన్‌గా లింగయ్య, జాయింట్ సెక్రటరీగా ఆర్.శివశంకర్‌తో ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఎన్.శివారెడ్డి ప్రమాణ స్వీకారం చేయిస్తారని ప్రస్తుత చైర్మన్ వెంకటయ్య తెలిపారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యుడు కె.రాములు

హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు కె.రాములు అన్నారు.శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆలిండియా జనరల్ ఇన్స్‌రెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ రీజన్ యూనిట్ ఆధ్వర్యంలో '' భారత దేశంలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి పట్ల ఎన్‌జివోలు, ఎస్సీ, ఎస్టీ సంఘాల పాత్ర'' అనే అంశంపై సదస్సు జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీలు, వేధింపుల విషయాలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నిజామాబాద్ జిల్లాలో బీజేపీ నాయకుడు భరత్ రెడ్డి దళితులను నీటి గుంతలో గుంజీలు తీయించినందుకు అతన్ని అరెస్టు చేయించామన్నారు. అంతేకాకుండా ఓరియంటల్ ఇన్స్‌రెన్స్ కంపెనీని దర్శించినప్పుడు ఆ కంపెనీ డీజీఎం పంకజ్ ఖన్నా ప్రొటోకాల్ పాటించనందుకు అతనితో పాటు మరో ముగ్గురు ఆర్‌ఎంలపైనా కేసులు పెట్టామన్నారు. ఆలిండియా జనరల్ ఇన్సూరెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్, వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ యూనిట్ అధ్యక్షుడు సీహెచ్ కాంతరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అగ్రకులాల వారు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపైన వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆలిండియా జనరల్ ఇన్స్‌రెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ దిలీప్ పవర్జీని ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ నాయకులు డాక్టర్ ఎస్. ముత్తు, ఎస్.నాగరాజు, జి.నాగయ్య, అశోకన్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి



కాగ్నిజెంట్ ప్రతినిధులతో మాలతిరెడ్డి

హైదరాబాద్: విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో మెగా, ఓమెగా విద్యాసంస్థలు ముందంజలో ఉన్నాయని మెగా, ఓమెగా విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ కసిరెడ్డి మాలతిరెడ్డి అన్నారు. హబ్సిగూడ మెగా, ఓమెగా డిగ్రీ కళాశాల, ఘట్‌కేసర్‌లోని మహిళా డిగ్రీ కళాశాల, ఈసీఐఎల్, బోడుప్పల్‌లోని మెగా డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులకు శనివారం హబ్సిగూడలోని మెగా, ఓమెగా కళాశాలలో కాగ్నిజెంట్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన జాబ్ మేళాను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. కాగ్నిజెంట్ ప్రతినిధులు అఖిలేష్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.


తాండూరు టౌన్: విద్యార్థినిని సన్మానిస్తున్న రవిశంకర్ (ఫైల్)


తలకొండపల్లి: లండన్‌లో భార్య, స్నేహితులతో డాక్టర్ శ్రీకాంత్ (ఫైల్)

సాక్షి Weekend

సొంతూరి సేవలోనే ఆనందం

కొందుర్గు (షాద్‌నగర్): విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధిగా భావిస్తున్న ఎన్‌ఆర్‌ఐలు కొందుర్గు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనిస్తున్నారు. పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహాయ సహాకారాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కొందుర్గు గ్రామ నివాసి రాజశేఖర్, సుహాసిని దంపతులు విదేశాల్లో ఉంటున్నారు. తమ కూతురు తన్వీ శ్రీ పుట్టినరోజు వేడుకలను స్వగ్రామమైన కొందుర్గులోని బాలుర ప్రా థమిక పాఠశాలలో విద్యార్థుల మధ్య ప్రతియేటా నిర్వహించుకుంటా రు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు,విద్యా సామగ్రి అందించారు. పాఠశాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.



9
సాక్షి
వికారాబాద్ | ఆదివారం | జనవరి | 7 | 2018

సొంతూరుపై మమకారం

పాఠశాల అభివృద్ధికి డాక్టర్ శ్రీకాంత్ చేయూత

రూ. కోటితో భవన నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు

తలకొండపల్లి(కల్వకుర్తి): విదేశాలకు వెళ్లిన సొంతూరిపై మమకారం తగ్గలేదు. తాతముత్తాతల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయ సాధనకు కృషి.. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ శ్రీకాంత్ ఆదర్శంగా నిలుస్తున్నారు. డాక్టర్ శ్రీకాంత్ తలకొండపల్లికి చెందిన మందుముల సుగుణ, రామ్మోహన్‌రావు ఏకైక కుమారుడు. పాఠశాల నుంచి ఇంటర్మీడియట్ వరకు హైదరాబాద్లో చదివాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మెడిసిన్ చదివి లండన్‌లో రేడియోగ్రఫీలో ఎంఎస్ చేశారు. ప్రస్తుతం అతడు లండన్‌లో స్థిరపడ్డారు. భార్య మాధవి లండన్‌లో గైనకాలజిస్టులో ఎంఎస్ చేసింది. ఈ దంపతులకు ఓ కుమారుడు రోహన్. లండన్‌లోని ఆక్స్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ చదువుతున్నాడు. శ్రీకాంత్ తాత, ముత్తాతలు కూడా మంచి సేవా గుణం వారే. తాత నర్సింగ్‌రావు తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐదెకరాలు దానం చేశారు. తాత అడుగుజాడల్లో శ్రీకాంత్ నడుస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నాడు. తల్లిదండ్రులు రామ్మోహన్‌రావు, సుగుణ జ్ఞాపకార్థం రామ్మోహన్‌రావు సుగుణ ఎడ్యుకేషన్ మెమోరియల్ ట్రస్టును స్థాపించారు.

- తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సుమారుగా రూ.కోటి విరాళం అందజేసి పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడు.
- రూ.80 లక్షలతో గ్రంథాలయం, ప్రయోగశాల, కంప్యూటర్, డిజిటల్, భోజనశాల భవనాలను నిర్మించాడు.
- రూ.4 లక్షలతో విద్యార్థులు కూర్చోవడానికి 100 డ్యూయల్ డెస్క్‌లను అందజేశాడు.
- కంప్యూటర్ విద్య నేర్చుకోవడానికి 5 ల్యాప్‌ట్యాపులు, 10 కంప్యూటర్లు అందజేశారు.
- రెండేళ్లుగా నెలకు రూ.8,500 జీతం చెల్లిస్తూ పాఠశాలలో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించారు.
- ప్రయోగశాల పరికరాలతో పాటు, విద్యార్థులు ఆటలో రాణించడానికి క్రీడా సామగ్ని, పాఠశాలకు ఉచిత ఇంటర్‌నెట్ కల్పించారు.
- లండన్ నుంచి స్కైప్ ద్వారా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీషు తరగతులతో పాటు, వ్యక్తిత వికాసంపై స్వయంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నాడు.
- పేద విద్యార్థులను దత్తత తీసుకొని వారికి ఉచితంగా కార్పొరేట్ విద్య అందిస్తున్నాడు.
- 10వ తరగతి వరకు చదివిన అఖిల, శిరీష, నరేశ్, కిశోర్‌ల విద్యార్థులకు హైదరాబాద్‌లో ప్రముఖ కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్య అందిస్తున్నాడు. రెండేళ్ల వరకు వీరి ఫీజులను ఆయన భరించారు పేద విద్యార్థి శ్రీకాంత్‌కు శ్రీచైతన్య కళాశాలల్లో ఇంజనీరింగ్ (బీఈ) చెప్పిస్తున్నాడు. ఈ విద్యార్థి ఇంజనీరింగ్ పూర్తి అయ్యేంతవరకు ఫీజులను డాక్టర్ శ్రీకాంత్ భరిస్తున్నాడు. వీటన్నింటికి సుమారుగా రూ.20 లక్షల వరకు ఖర్చు చేశాడు.
- లండన్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎన్‌ఫీల్డ్ యూకే స్వచ్ఛంద సంస్థకు 2014–15లో అధ్యక్షుడిగా ఉన్నాడు. లండన్ ఎన్‌ఫీల్డ్ సంస్థలో చురుకుగా పాల్గొంటూ పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురి చేత ఔరా అనిపించుకుంటున్నారు.

పూర్వీకుల జ్ఞాపకార్థం

మా పూర్వీకుల జ్ఞాపకార్థం, వారి సేవాగుణాన్ని మర్చిపోకుండా, పది కాలాలపాటు, వారి పేరు చిరస్మరణీయంగా ఉండాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నా. పేద విద్యార్థులు భవిష్యత్తులో కష్టాలు ఎదుర్కొకుండా, వారి భవిష్యత్తు జీవితం బంగారుమయంగా ఉండాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ వంతుగా చేయూత అందించా.

– శ్రీకాంత్, డాక్టర్, లండన్

విద్యాభివృద్ధికి తోడ్పాటు

ఇబ్రహీంపట్నం : సేవ చేయాలనే ఆలోచన, తపన ఉంటే పదిమందికి ఉపయోగపడే పనులు ఎక్కడ ఉన్నా చేయవచ్చనని ఓ ఎన్నారై నిరూపిస్తున్నాడు. జిల్లాకు చెందినవాడు కాకున్నా.. ఆ పాఠశాలలో చదవకున్నా.. ఒక పాఠశాల అభ్యున్నతికి తన వంతు సహకారం అందజేస్తున్నాడు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గతేడాది ఆమెరికాలో పర్యటించినప్పుడు తెలుగువారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వెనుకబడిన ప్రాంతాలు, అత్యధిక శాతం పేద విద్యార్థులు చదివే పాఠశాల అభివృద్ధికి సహాయసహకారాలు అందించాలని కోరారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన ముస్కు మహేందర్ రెడ్డి ఆమెరికాలోని న్యూజెర్సీలో ఒక ప్రైవేట్ సంస్థను నెలకోల్పి పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఎమ్మెల్యే విన్నపానికి మహేందర్‌రెడ్డి స్పందించి ముందుకు వచ్చారు. భారతదేశానికి తిరిగి వచ్చి ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు అవసరమైన గ్రంథాలయ అధికారిని నియమించి అతడికి నెలసరి జీతం అందిస్తున్నారు. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.పది వేల చొప్పున నలుగురు విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. డిజిటల్ క్లాస్‌ల నిర్వహణకు అన్ని తరగతి గదులకు ప్రొజెక్టర్లను అందజేస్తానని హామీ ఇచ్చారు. అతడి సేవగుణాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం గుప్త కృతజ్ఞతలు తెలుపుతున్నారు.


ముస్కు మహేందర్‌రెడ్డి

కుమారుడి సహకారంతో..

కొందుర్గు (షాద్‌నగర్): కొందుర్గు మండలంలోని ముట్పూర్ మాజీ సర్పంచ్ మాణిక్‌రెడ్డి కుమారుడు సిద్ధార్థరెడ్డి, ఈశ దంపతులు ఆస్ట్రేలియాలో కాస్మొటిక్ వ్యాపారం చేస్తూ స్థిరపడ్డారు. కాగా స్వగ్రామంపై మమకారంతో తనతోపాటు తనకు పరిచయస్తులతో కలిసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు రూ.లక్షన్నర విలువైన ఫర్నీచర్ సమకూర్చారు. అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం, విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీతోపాటు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నారు. తన తండ్రి మాణిక్ రెడ్డి సహాయంతో పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. సిద్ధార్థ రెడ్డి, ఈశ దంపతుల కూతురు తన్వీ పుట్టినరోజు వేడుకలను పాఠశాలలోనే ఘనంగా నిర్వహించి విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. గ్రామస్తులకు చీరలు కూడా అందించారు.

బడి బాగుంటేనే..

చదువుకున్న వ్యక్తి ఏ రంగంలోనైనా రాణిస్తాడు. ఇందుకోసం గ్రామంలోని బడి బాగుంటే గ్రామంలోని ప్రజలంతా రాణిస్తారు అనే ఉద్దేశంతో పాఠశాల అభివృద్ధి నేను, నా కుమారుడు కలిసి పాఠశాలను బాగు చేస్తున్నాం. భవిష్యత్‌లోను పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం.

– పి.మాణిక్‌రెడ్డి, మాజీ సర్పంచ్, ముట్పూర్



తాండూరు టౌన్:

అమెరికాలో స్థిరపడినా పుట్టి పెరిగిన గడ్డ రుణం తీర్చుకోవాలనే ఆశతో స్వదేశానికి తిరిగి వచ్చి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు పటేల్ రవి శంకర్. సేవా కార్యక్రమాలతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు తాండూరుకు చెందిన పటేల్ రవిశంకర్. తాండూరులో జన్మించి అమెరికాలో స్థిరపడి సదుద్దేశంతో రవిశంకర్ స్వదేశానికి తిరిగివచ్చారు. పాఠశాల విద్యాభ్యాసం తాండూరులో, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.టెక్ చదివి 2001లో అమెరికా వెళ్లారు. అక్కడ రెండేళ్ల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి అనంతరం స్వయంగా ఐటీ డెవలప్‌మెంట్ అండ్ సర్వీసెస్ పేరుతో సొంతంగా వ్యాపారం ప్రారంభించారు. అంతేకాకుండా రియల్ ఎస్టేట్ రంగంలోకి దిగి ఆర్థికంగా బలోపేతమయ్యారు. ఆ తర్వాత సొంత గడ్డ రుణం తీర్చుకుందామని స్వదేశానికి వచ్చి ఇక్కడే స్థిరపడిపోయారు.

పటేల్ రవిశంకర్ ఛారిటబుల్ ట్రస్టు పేరుతో ఒక స్వచ్ఛంధ సంస్థను ఏర్పాటుచేశారు. అమెరికాలో ఉంటూనే తాండూరులో ఉన్న మిత్రుల ద్వారా ట్రస్టును కొనసాగించారు. ట్రస్టు ద్వారా ముందుగా తాను చదివిన శ్రీ సరస్వతీ శిశు మందిర్, వివిహెచ్ఎస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల వంటి పలు విద్యా సంస్థలకు చేతనైన సహాయం చేస్తున్నారు. పాఠశాల, కళాశాలల్లో లైబ్రరీ నిర్వహణ కోసం ఫర్నీచర్‌ను అందజేశారు. అనేక మంది పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయాన్ని అందజేశారు. యాలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుని అక్కడ విద్యార్థులకు అన్ని రకాల వసతులను సమకూర్చుతున్నారు. ఆట వస్తువులు, ఫర్నీచర్, కంప్యూటర్లు తదితర సహాయ సహకారాలతో పాటు ఆర్థికంగా పలువురిని ఆదుకున్నారు. డయాబెటిస్‌తో బాధ పడుతున్న ఓ విద్యార్థికి ప్రతియేటా ఇంజెక్షన్లు, మందులకు అయ్యే ఖర్చులను భరిస్తున్నారు. తన ట్రస్టు ద్వారా ఏటా విద్యార్థులకు ఉపకార వేతనాలు, నగదు బహుమతులను అందిస్తున్నారు. జాతీయస్థాయి వరకు క్రీడల్లో ఎదిగిన పేద విద్యార్థులను ఆదుకుంటున్నారు. పలు ధార్మిక సంస్థలకు, ఆలయాలకు ఆర్థిక చేయూత అందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అమెరికాలో ఏర్పాటుచేసిన తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (యూఎస్‌ఏ)కు ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. ఉద్యమానికి తన వంతు సాయం అందించారు. రవిశంకర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతపరుస్తున్నారు. సేవాభావంతో అమెరికాను వదిలి భారత్‌కు తిరిగి వచ్చారు.

- పుట్టిన గడ్డపై మమకారం
- రుణం తీర్చుకుంటున్న ఎన్నారైలు
- సేవా కార్యక్రమాలు చేపడుతున్న ప్రవాసులు
- అన్నార్తులకు అండగా.. పేదలకు తోడుగా.. సహాయ కార్యకలాపాలు

సమాజ సేవ కోసమే వచ్చా



అమెరికాలో 16 ఏళ్ల పాటు ఉండి పలు వ్యా పారాలు చేసి ఆర్థికంగా స్థిరపడ్డా. చిన్ననాటి నుంచి స్నేహితులతో గడిపిన ఊరును, దేశాన్ని వదిలి జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లా. తెలంగాణ ఉద్యమ సమయంలో నావంతు బాధ్యతగా చేయూతనిచ్చా. ట్రస్టు ప్రారంభించి కొన్నేళ్లుగా పేదలకు సేవలు అందిస్తున్నా. ప్రస్తుతం అమెరికాను వదిలి స్వదేశానికి వచ్చేశాను. ఇక ఇక్కడే స్థిరపడి సమాజ సేవను మరింత విస్తృతం చేస్తాను.

– పటేల్ రవిశంకర్, రవిశంకర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తాండూరు

స్వదేశీ శ్రీమంతులు



ఆకాశహర్మ్యాలు.. గాల్లో విహారాలు.. బాదరాబందీ లేని.. సుఖసంతోషాలతో జీవితం.. అయినా ఏదో తెలియని అసంతృప్తి.. వారిలో ఏదో చేయాలనే తపన.. పుట్టిన ఊరును వదిలి పరాయి దేశంలో స్థిరపడి ఆర్థికంగా ఎదిగినా.. ఏదో తెలియని బాధ లోలోపల ఉంటుంది. తాను పుట్టిన గడ్డకు ఏదో చేయాలి.. తనకు ఊపిరి అందించిన గ్రామానికి మేలు చేయాలి.. తపన.. ఆకాంక్ష.. ఉన్నతమైన సేవాగుణంతో స్వదేశంలోకి అడుగుపెట్టారు. సంపాదించిన దానిలో కొంత.. వారు నేర్చుకున్న దానిలో కొంత సమాజానికి పంచడానికి వచ్చిన వారి గురించి తెలుసుకుందాం. ఈనెల 9వ తేదీన ఎన్‌ఆర్‌ఐ డే సందర్భంగా పుట్టినగడ్డ కోసం సేవ చేస్తున్న పలువురు ఎన్నారైలపై ప్రత్యేక కథనం.

– సాక్షి, నెట్‌వర్క్



దత్తతతో బడులకు మహర్దశ

యేటా రూ.25 లక్షలతో సేవా కార్యక్రమాలు

కందుకూరు (మహేశ్వరం):

చిన్నతనంలో తాత పేదరికం గురించి చెప్పి పెరిగి పెద్దయి న తర్వాత ఆ పేదరికం సమాజంలో ఉండొద్దనే ఆలోచనతో ఓ ఎన్నారై దూసుకెళ్తున్నాడు. తన సంస్థ ద్వారా నపేద విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తను ఒక్కడే కాకుండా తన కంపెనీలో పని చేస్తున్న వారిని భాగస్వాములుగా చేర్చి మహాయ జ్ఞాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నాడు ఎన్‌ఆర్‌ఐ వీర్లపాటి దయాకర్.

విస్తృతంగా సేవలు

నల్గొండ జిల్లా నోముల గ్రామానికి చెందిన వెంకటనర్సయ్య, సక్కుబాయి దంపతుల కుమారుడు వీర్లపాటి దయాకర్. చిన్నతనంలో తన తాత, తండ్రి పేదరికాన్ని కళ్లారా చూశాడు. చదువుతోనే తమ కుటుంబం పేదరికాన్ని జయిస్తుందని నమ్మి ఉస్మానియాలో బీటెక్, ఖరగ్‌పూర్‌లో ఐఐటీ పూర్తి చేసి అమెరికాలో ఎంఐఎం చదివాడు. అనంతరం అక్కడే స్థిరపడి కాలక్రమేణా ఎస్–2 టెక్.కమ్ సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించాడు. అదే సంస్థను హైదరాబాద్‌లో కూడా నెలకొల్పాడు. ప్రస్తుతం రెండు చోట్ల కలిపి 360 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాడు. సమాజ సేవ చేయడానికి తానొక్కడితో కాదని గుర్తించి తన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులతో కలిసి 11 ఏళ్ల కిందట ఫార్చ్యూన్ ఫండ్ పేరుతో ఒక నిధిని ఏర్పాటు చేశారు. తన సంస్థ ఉద్యోగులు నెల నెలా ఆ ఫండ్‌లో కొంత జమ చేస్తూ ఆయన కూడా పెద్దమొత్తంలో నగదు ఇస్తున్నారు.

పేద విద్యార్థుల దత్తత

ఆ ఫండ్‌తో ప్రభుత్వ పాఠశాలల్లో 7వ తరగతి నుంచి ప్రతిభ కనబరుస్తున్న ఐదు మంది పేద విద్యార్థులను ప్రతి ఏడాది ఎంపిక చేసి వారిని దత్తత తీసుకుంటారు. వారి పూర్తి బాగోగులు చూసుకుంటున్నారు. ప్రతీ వారం యోగక్షేమాలు స్వయంగా తెలుసుకొని వారి చదువులతో పాటు జీవితంలో స్థిరపడేలా దిశానిర్దేశం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గూడూరులోని జెడ్పీహెచ్ఎస్, పటాన్‌చెరువులోని పాఠశాల, నల్గొండ జిల్లా మఠంపల్లిలోని పాఠశాల, వరంగల్ జిల్లా లక్నేపల్లిలోని పాఠశాలలను ఎంపిక చేసుకుని 147 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకున్నారు. ప్రతి ఏడాది ఒక్కో పాఠశాల నుంచి ఐదుగరి చొప్పున తీసుకుని పదో తరగతి తర్వాత కోదాడలోని కవిత జూనియర్ కళాశాలలో చేర్పిస్తున్నారు. వారి ఉన్నతస్థాయికి ఎదిగేంత వరకు బాధ్యతతో కన్నతండ్రి మాదిరి చూసుకుంటున్నారు. ఒక్కో విద్యార్థి బాధ్యత ఒక్కో ఉద్యోగి చేపడుతున్నారు.

మౌలిక సదుపాయాలు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించడానికి నడుం బిగించారు. తాగునీరు, కంప్యూటర్ ల్యాబ్, శిక్షకుడి ఏర్పాటు వంటివి చేపట్టి వారే వేతనం అందిస్తున్నారు. విద్యార్థులకు బెంచ్‌లు అందిస్తున్నారు. గతంలో కంప్యూటర్‌లు అందించిన వారు ఇటీవల ప్రొజెక్టర్, ల్యాప్‌ట్యాప్‌లను అందించారు.

చదువుతో పేదరికం దూరం



చిన్నప్పుడు తాతాయ్య పేదరికం అంటే ఏంటో చెప్పాడు. మా నాన్న చదువుతో పేదరికాన్ని జయించిన విషయాన్ని గుర్తించాను. చదువుతోనే ఏదైనా సాధ్యం అని తెలుసుకున్నా. కుటుంబంలో ఒక్కరైనా విద్యావంతులైతే ఆ కుటుంబంతో పాటు గ్రామం బాగుపడుతుంది. తన కంపెనీ ఉద్యోగులతో కలిసి ఫార్చ్యూన్ ఫండ్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. ఏడాదికి రూ.25 లక్షలు ఆ ఫండ్ ద్వారా ఖర్చు చేస్తున్నాం.

– వీర్లపాటి దయాకర్, ఎస్–2 టెక్.కామ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వాహకుడు

విద్యార్థులను గైడ్ చేస్తాం



కంపెనీలో పనిచేసే ప్రతిఒక్కరం ఒక్కో విద్యార్థి బాధ్యత తీసుకుని వారిని గైడ్ చేస్తున్నాం. వారం వారం వారితో ఫోన్‌లో మాట్లాడతాం. వారిని అప్పుడప్పుడు కలిసి చదువు ఎలా సాగుతుందో తెలుసుకుని జీవితంలో వారు స్థిరపడేలా ప్రోత్సహిస్తున్నాం. ఉద్యోగంతో పాటు ఇలా సమాజ సేవ చేయడం ఆత్మ సంతృప్తిని ఇస్తోంది.

– స్వప్న, ఫార్చ్యూన్ ఫండ్ ప్రోగ్రాం నిర్వాహకులు, ఎస్–2 టెక్.కమ్

25 మంది విద్యార్థులు దత్తత



ఇప్పటివరకు మా పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థులను దత్తత తీసుకున్నారు. పాఠశాలలో అన్ని వసతులు కల్పించారు. తాగునీటి కోసం బోరు, కంప్యూటర్ ల్యాబ్, బెంచ్‌లు అందించారు. గతేడాది ప్రొజక్టర్, ల్యాప్‌ట్యాప్ ఎన్ఆర్ఐ దయాకర్ సహకారంతో అందాయి. మరో 8 కంప్యూటర్లు అందిస్తామన్నారు. ఆయనకు మా పాఠశాల తరపున రుణపడి ఉంటుంది.

– రమేశ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు, గూడూరు జిల్లా పరిషత్ పాఠశాల


తలకొండపల్లి: శ్రీకాంత్ నిర్మించిన భవనాలు (ఫైల్)


కందుకూరు: గూడూరులో పుస్తకాలు ఇస్తున్న దయాకర్ (ఫైల్)

పర్యాటకం.. నిరాశాజనకం!



- ముందుకు కదలని పలు ప్రాజెక్టుల పనులు
- ఆచరణకు నోచుకుని అంతర్జాతీయ ప్రమాణాలు
- నిధులున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

సాక్షి, సిటీబ్యూరో: రాష్ట్ర రాజధానిలో పర్యాటకాభివృద్ధి పరిస్థితి మూడు అడుగులు ముందుకు.. ఆరడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన పలు ప్రాజెక్టుల పనులను ఆ పిదప పట్టించుకోకపోవడం సర్వసాధారణమైంది. సహజ సిద్ధమైన అందాలకు నెలవైన భాగ్యనగరం పర్యాటకంగా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు యత్నిస్తున్నా... పనులు మాత్రం పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు. నిధులున్నా కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన జరగటం లేదు.

నామమాత్రం.. హెలీ టూరిజం..



తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ గగన విహారానికి తెర తీసింది. హెలీ టూరిజం పేరుతో విదేశాల్లోని అనుభవాలను గనగర సందర్శకుల చెంతకి తీసురావాలని పర్యాటక శాఖ ప్రయత్నించింది. వీకెండ్‌లో ఈ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. చివరికి అది ప్రధాన పండుగలకే పరిమితమైంది.

ఆచూకీ లేని డిస్నీల్యాండ్

అమెరికాలో చిన్నారుల వింత ప్రపంచం డిస్నీల్యాండ్. ఈ తరహాలోనే 300 ఎకరాల్లో రూ.25 వేల కోట్లతో దీన్ని నిర్మించనున్నామని టూరిజం శాఖ ప్రకటించింది. అందరూ ఎంతో ఆనందపడిపోయారు. కానీ ఇప్పటి వరకు ఆ ఊసే లేకుండాపోయింది.

మోనోరైలు.. హుళక్కి..

హుస్సేన్ సాగర్ చుట్టూ మోనోరైలు పెట్టి... ఎవరు ఎప్పుడైనా ఎక్కడైనా ఎక్కి దిగేలా రూపకల్పన చేశారు. అది ఒక్క అడుగు ముందుకుపడలేదు. శంషాబాద్ విమానాశ్రయం వైపు ఉన్న బుద్వేల్‌లో సాహస జలక్రీడలు, జలగర్భంలో ఆక్వేరియం.. హోటళ్లు ఇలా చాలా అంశాలు ప్రస్తావించారు. గండిపేట్, హిమాయత్‌నగర్ చెరువు ఆయకట్టులో 10 గోల్ఫ్ కోర్సులను తయారు చేసి విదేశీయులు విమానంలో అలా వచ్చి ఇలా ఆడుకుని వెళ్లేలా తీర్చిద్దాలని సంస్థ ఆలోచన చేసింది. ఇవన్నీ ఆచరణలోకి రాలేదు.

సమన్వయ లోపం..

టూరిజం కార్యదర్శి బుర్రా వెంకటేశానికి, టీఎస్‌టీడీసీ ఎండీకి, టూరిజం కమిషనర్‌కి మధ్య సమన్వయ లోపంతో సిటీ పర్యాటకాభివృద్ధి శాపంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టూరిజం సెక్రటరీ బుర్రా వెంకటేశాన్ని అనుసరించాల్సిన టూరిజం కమిషనర్, టీఎస్‌టీడీసీ ఎండీ వ్యక్తిగత ఈగోలతో పర్యాటక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఈ విషయం సీఎం పేషీ వరకు వెళ్లినట్లు సమాచారం.

దారిమళ్లుతున్న నిధులు..

టూరిజం శాఖ అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సి నిధులు దారి మళ్లుతున్నాయి. అయినా పట్టించుకొనే నాథుడే లేకుండాపోయారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం టూరిజం శాఖకు రూ. 29.92 కోట్లు కేటాయించింది. నగరంలోని టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధికి ఖర్చు చేయాల్సింది పోయి, వ్యక్తిగత ప్రాజెక్టులతో అధికారుల చెంతకు వచ్చే వారికి రూ. లక్షలు కేటాయిస్తున్నారు. దీంతో కొత్త ప్రాజెక్టులు ఆచరణలో అమలుకు నోచుకోవడంలేదని ఆరోపణలున్నాయి.

పర్యాటకుల సేవలకు బస్సులు రెండే..



విదేశాలలో అత్యంత ప్రాచుర్యం పొంది ఇండియాలోకి వచ్చిన ఈ హోప్ ఆన్ హోప్ ఆఫ్(హెచ్‌ఓ హెచ్‌ఓ) ట్రెండ్ హైదరాబాద్‌లోనూ ప్రవేశపెట్టారు. నగరంలో దీన్ని 9 ప్రాంతాల నుంచి ఈ సేవలు ప్రవేశ పెట్టారు. తొలుత నాలుగు బస్సులు ప్రారంభించారు. ఢిల్లీ దాదాపు 2 లక్షల మంది ప్రయాణికులు ఇక్కడ ఈ బస్‌ల సేవలని వినియోగించుకుంటున్నారు. కానీ ఇక్కడ కేవలం రెండు బసులను మాత్రమే నడుస్తున్నాయి.

దశ దిశా లేని దుర్గం చెరువు..



దుర్గం చెరువులోకి కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు మళ్లింపు, జూబ్లీహిల్స్‌– మైండ్ స్పేస్‌లను కలుపుతూ వంతెన నిర్మాణం. కృత్రిమ నీటి జలపాతాల నిర్మాణం. ప్రకృతి సహజసిద్ధమైన కొండ రాళ్లతో పార్కు. పర్వతారోహణకు సన్నాహాలు. కొండలను ఎక్కేందుకు (రాక్ క్లైంబింగ్) ఏర్పాట్లు. కళాఖండాల ప్రదర్శనాలయం నిర్మాణం. 1500 మంది కూర్చునే విధంగా ఓపెన్ ఎయిర్ థియేటర్ ఇవన్నీ ఏర్పాటు కావాల్సి ఉంది. జూబ్లీహిల్స్‌– ఇనార్బిట్ మాల్‌ను చెరువుకు అడ్డంగా రూ. 184 కోట్లతో వంతెన నిర్మించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. కానీ పనులే ప్రారంభం కాలేదు.

అతీగతీ లేని జల క్రీడల వనం



నగర శివార్లలోని ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చేరువలో ఉన్న బుద్వేల్ ప్రాంతంలో 30 నుంచి 50 ఎకరాల విస్తీర్ణంలో జలక్రీడల వినోదాత్మక పార్కును నిర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని రెండేళ్ల క్రితం ప్రభుత్వం ప్రకటించింది. టీఎస్‌టీడీసీ చైర్మన్ పేర్వారం రాములు అప్పట్లో ఈ ప్రాంతాన్ని పర్యాటక, రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. కానీ దీనిపై ఇంతవరకు స్పష్టతే లేదు.

కియోస్క్.. పనిచేయవ్..



మహా నగరం ప్రత్యేకతలు తెలుసుకునేలా సందర్శకుల కోసం 20 ప్రాంతాల్లో కియోస్క్ మిషన్లు ఏర్పాటు చేశారు. 90 శాతం యంత్రాలు పనే చేయటం లేదు. అయినా పర్యాటక శాఖ అధికారులు, గాని టీఎస్‌టీడీసీ అధికారులు గాని వాటి వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య



మాసబ్‌ట్యాంక్ సంక్షేమ భవన్ ఎదుట ధర్నాలో పాల్గొన్న కృష్ణయ్య తదితరులు

మెహిదీపట్నం: పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్, ఎంసీఏ, పీజీ ఇంటర్ కోర్సుల విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించడంతో పాటు బీసి కాలేజీ హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలని కోరుతూ శనివారం మాసబ్‌ట్యాంక్ భవనంలోని సంక్షేమ భవనం ఎదుట తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, నీల వెంకటేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ఇంజినీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ, ఇంటర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు బకాయిలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతి జిల్లాలో బీసీ కాలేజీ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించడంతోపాటు జిల్లాకో స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నాయకులు నంద గోపాల్, రామకృష్ణ, అనంతయ్య, కుమార్, సీను, రాజేందర్, సదానందం, పవన్, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల వైద్య సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్
- ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

శేరిలింగంపల్లి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్ఎంపీ, పీఎంపీల వైద్యసేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ, కమ్యూనిటీ పారామెడికల్ అనుభవ వైద్యుల సంఘం జేఏసీ చైర్మన్, ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నల్లగండ్లలోని రవీందర్‌రెడ్డి గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ, పారా మెడికల్ అనుభవ వైద్యుల సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వెంకట్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు రౌతు కనకయ్య, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

భలే బాల మేధావి!

- 350 ప్రశ్నలకు 6 నిమిషాల 45 సెకన్లలో సమాధానాలు
- అబ్బురపరిచిన అయిదేళ్ల యల్లమిల్లి జోనార్థన్
- తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



జోనార్థన్‌కు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న వెంకటాచారి

లాలాపేట: 18 అంశాల నుంచి సుమారు 350 ప్రశ్నలకు కేవలం 6 నిమిషాల 45 సెకన్లలోనే సమాధానాలు చెప్పి అబ్బురపరిచాడు అయిదేళ్ల వయసున్న యల్లమిల్లి జోనార్థన్. సురజరాం, ప్రవీణ దంపతుల కుమారుడు జోనార్థన్ మత గ్రంథాలు, వాటిలోని సారాంశాలు, జాతీయ చిహ్నాలు, ప్రజాదరణ పొందిన పుస్తకాలు, రచయితలు, దేశంలోని రాష్ట్రాలు, రాజధానులు, సౌరమండలం, శాస్త్రజ్ఞులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి నినాదాలు, ప్రపంచ పటంలో దేశాలను గుర్తించడం, ముఖ్యమైన సందర్శన ప్రదేశాల పేర్లు, ఇతర జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలపై టక్కున సమాధానాలు చెబుతున్నాడీ చిన్నోడు. ఈ మేరకు శనివారం లాలాపేటలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స ప్రధాన కార్యాలయంలో మాస్టర్ జోనార్థన్ మేధాశక్తిని న్యాయ నిర్ణేతలు పరీక్షించారు. అతి చిన్న వయసులోనే అత్యధిక ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అపారమైన మేధాశక్తిని సంపాదించుకున్న బాలుడిగా గుర్తిస్తూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు కల్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. చింతపట్ల వెంకటాచారి దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం, జ్ఞాపిక అందజేశారు.



గుడారంలో విందు

అడవిలో గుడారం.. అదేంటని దగ్గరకు వెళ్లి చూస్తే గుడారంలో విందు. శని, ఆదివారాలు వచ్చాయంటే కోట్‌పల్లి ప్రాజెక్టులో బోటింగ్ చేయడం పర్యాటకులకు బహు పసందు. కొంతమంది వివిధ ఆటల్లో గడిపి, మధ్యాహ్న భోజనం చేసి తము ఏర్పాటు చేసుకున్న గుడారాల్లో సేదతీరుతుంటారు. తాండూర్–హైదరాబాద్ ప్రధాన మార్గంలో ఓ పర్యాటక బృందం ఏర్పాటు చేసుకున్న గుడారం అందరిని ఆకట్టుకుంది. అనంతరం అనంతగిరిగుట్టలో నెలకొన్న శ్రీఅనంత పద్మనాభస్వామిని దర్శించుకుంటుంటారు.

– ధారూరు:

రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ సంయుక్త కార్యదర్శిగా విజయ్ శ్రవణ్‌కుమార్



మోమిన్‌పేట(వికారాబాద్): రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్ఎల్‌టీఏ) సంయుక్త కార్యదర్శిగా ఎం.విజయ్ శ్రవణ్‌కుమార్ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు వై.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని భాషలో శిక్షణ పొందిన భాషోపాధ్యాయులకే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 17, 18 విడుదల చేసి ఆరు నెలలు కావస్తున్నా ఆమలుకు నోచుకోలేవడంలేదని ఆయన వాపోయారు. భాషా పండితులు పాఠశాలలకు ముఖ్యమైన వారని, విద్యార్థులకు భాషపై పట్టు తీసుకొస్తారని ఆయన తెలిపారు. భాషా పండితులు అన్ని రకాలుగా నష్టపోతున్నారని, వారికి సముచితమైన పదోన్నతులు లభించక అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పరిమితికి మించి రవాణా

- 50 టన్నుల ఎర్రమట్టితో వాహనాల పరుగులు
- భద్రతా చర్యలు గాలికి..
- అధ్వానంగా తయారవుతున్న రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

కరన్‌కోట్(తాండూరు):

తాండూరు ప్రాంతంతో పాటు సరిహద్దు కర్ణాటక పరిధిలో ఉన్న సిమెంట్ కర్మాగారాలకు ముడిసరకు తరిలింపు స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. నిత్యం పదుల సంఖ్యలో పరిమితికి మించి ఎర్రమట్టి రవాణా అవుతోంది. ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా భద్రత చర్యలు గాలికి వదిలేసి ఎర్రమట్టిని రవాణా చేస్తుండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో స్థానికులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో మితిమీరిన వేగంతో వాహనాలు వెళ్తుండడంతో రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి. పరిమితికి మించి సరుకు రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

తాండూరు మండలంలోని కరన్‌కోట్‌లో కేంద్ర ప్రభుత్వ రంగ సిమెంట్ కర్మాగారంతో పాటు మల్కాపూర్‌లో ఇండియా సిమెంట్స్, కర్ణాటక సరిహద్దుతో పాటు సేడం, చితాపూర్, మల్కేడ్ తదితర ప్రాంతాల్లో సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి. సిమెంట్ పరిశ్రమలకు ప్రధానంగా ఎర్రమట్టి (ల్యాటరైట్) అవసరం. సిమెంట్ తయారీలో ఎర్రమట్టిని వినియోగిస్తారు. ఈ సిమెంట్ పరిశ్రమలకు పెద్దేముల్ మండలంలోని గనుల నుంచి ఎర్రమట్టిని రవాణా చేస్తున్నారు. ప్రతి రోజు వందల సంఖ్యలో టిప్పర్లు, లారీల్లో ఎర్రమట్టిని తరలిస్తున్నారు.

పరిమితికి మించి రవాణా

ఒక్కో టిప్పర్‌లో 20 టన్నుల దాకా తరిలించే వీలుండగా వాహనాల యాజమానులు మాత్రం లాభాపేక్షతో 50 టన్నులు, గరిష్టంగా 60 టన్నుల వరకు ఎర్రమట్టిని ఎగుమతి చేస్తున్నారు. ఈ ఎర్రమట్టిని పెద్దేముల్ మండలంలోని అడ్కిచెర్ల, తట్టెపల్లి, పాషాపూర్, తాండూరు మండలం జిన్‌గుర్తి గ్రామాల మీదగా అల్లాపూర్, కరన్‌కోట్ పోలీస్ స్టేషన్, గౌతాపూర్ చెక్‌పోస్టు నుంచి కరన్‌కోట్ మార్గాన సరిహద్దు కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారు.



పైన కప్ప లేకుండానే తరిలింపు



గుంతలమయమైన కరన్‌కోట్ రోడ్డు

లారీల్లో పరిమితికి మించి లోడ్ చేసి ఈ మార్గం గుండా తీసుకెళ్తుండడంతో స్థానిక రోడ్లు దెబ్బ తింటున్నాయి. అడుగు లోతు గుంతలతో అధ్వానంగా మారుతున్నాయి. కోట్ల రూపాయల వ్యయంతో వేసిన రోడ్లు మున్నాళ్లకే పాడవుతున్నాయి. రెండున్నర ఏళ్ల కిందట రూ.2.45కోట్లతో నిర్మించిన కరన్‌కోట్ రోడ్డు ఏడాదిలోనే గుంతలమయంమైంది. గుంతలు పడ్డ ఈ రోడ్డును ఇప్పటికే నాలుగుసార్లు మరమ్మతులు చేయించినా భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో రహదారులు నిర్మించడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

భద్రతా చర్యలు గాలికి..

పరిమితికి మించి ఎర్రమట్టి తరిలిస్తున్న సమయంలో లారీలు, టిప్పర్లపై తాడిపత్రి కప్పి తాళ్లతో కట్టాల్సి ఉండగా అవేమీ పట్టించుకోవడంలేదు. ఫలితంగా వాటిల్లోంచి ఎర్రమట్టి గాలికి ఎగిరి వెనకాల ప్రయాణిస్తున్న వాహనదారుల కళ్లల్లో పడి ఇబ్బందులు కలుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రమాదాల బారిన కూడా పడుతున్నారు. కరన్‌కోట్ మార్గంలో తరుచూ ఇలాంటి ప్రమాదాలే చోటుచేసుకుంటున్నాయి. జిన్‌గుర్తి సమీపంలో లారీలు ఢీకొనంతో మేకలు, గొర్రెలు, బర్రెలు చనిపోయాయి. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా లారీల యజమానులు, కర్మాగారాల ప్రతినిధులు భద్రతా చర్యలు చేపట్టడంలేదు.

పట్టించుకోని అధికారులు

కర్మాగారంలో టెండర్ దక్కించుకుని పరిమితికి మించి రవాణా చేస్తూ లాభాలు అర్జిస్తున్న ట్రాన్స్‌పోర్టు యాజమానులు వాటి తరిలింపుతో ప్రజల ప్రాణాలమీదకు వస్తున్నా యథేచ్ఛగా తమ పని కానిచ్చేస్తున్నారు. అధిక లోడ్‌తో వెళ్తున్న వాహనాలను అడ్డుకునే అధికారం రవాణా శాఖతో పాటు పోలీసు శాఖకు ఉంది. కాగా అమ్యామ్యాలకు అలవాటుపడి రవాణా శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో ద్విచక్రవాహనాలపై ముగ్గురు వెళ్తే జరిమానాలు, మద్యం తాగి వాహనాలు నడిపే వారిని జైలుకు పంపిస్తుండగా, పరిమితికి మించి ఎర్రమట్టి రవాణా చేస్తు రోడ్లు దెబ్బతీస్తు, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నా చర్యలు చేపట్టకపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న తాండూరులో అధిక లోడుతో వెళ్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఎర్రమట్టి లారీలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

తనిఖీల బాటలో ‘పట్నం’

- వేగం పెంచాలని కాంట్రాక్టర్లపై ఒత్తిడి
- నేడు జీవన్గీ నుంచి శ్రీకారంచుట్టనున్న అమాత్యులు



చురుగ్గా కొనసాగుతున్న జీవన్గీ వంతెన

బషీరాబాద్(తాండూరు): ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ సమావేశాలతో ప్రతీ రోజూ బిజీగా ఉండే జిల్లా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న తాండూరు నియోజకవర్గంలో వందల కోట్ల ప్రభుత్వ పనులకు శంకుస్థాపనలు చేశారు. పనులు మాత్రం నత్తనడకన కొనసాగడంతో ఫీల్డ్‌లో అసలు ఏంజరుగుతోందో తెలుసుకోవడానికి తానే స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. కోట్ల రూపాయలతో చేపడుతున్న వంతెనలు, రోడ్లు, భవనాల వంటి నిర్మాణా పనులు తనిఖీ చేయనున్నారు. పనుల్లో నాణ్యత, వేగం పెంచేలా అక్కడిక్కడే అధికారులకు, గుత్తదారులకు ఆదేశాలు ఇవ్వనున్నారు. ఎన్నికలకు మరో ఏడాది మాత్రమే మిగిలి ఉండడంతో కాగ్నా నదిపై తాండూరు, వీర్‌శెట్టిపల్లి, నారాయణపూర్, జీవన్గీ, గాజీపూర్ దగ్గర నిర్మిస్తున్న వంతెనల పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న ఆలోచనలో మంత్రి ప్రత్యేక దృష్టి సారించిట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తాండూరుకు మణిహారంగా భావిస్తున్న బైపాస్ రోడ్డుకు ఇప్పటికే భూసేకరణ ఘట్టం ముగియడంతో త్వరలో పనులు మొదలు పెట్టాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. తరుచూ తనిఖీలతో పనుల్లో వేగం పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. బషీరాబాద్ మండలంలోని జీవన్గీ కాగ్నాపై సుమారు రూ.13.40 కోట్లతో చేపట్టిన వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పనులను ఆదివారం తనిఖీ చేయనున్నట్లు పార్టీ సభ్యుడు తెలిపారు.

తాండూరులో కంది కొనుగోళ్లు షురూ

సాక్షి ఎఫెక్ట్..

తాండూరు: తాండూరు డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరకు కొనేందుకు ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు శనివారం ప్రారంభమయ్యాయి. గత నెల 25న కంది కోనుగోలు కేంద్రం ప్రారంభించినా అధికారులు కందులు కొనుగోలు చేయడంలేదంటూ సాక్షిలో ‘సిండికేట్’ అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు శనివారం స్పందించారు. వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని స్థానిక అధికారులకు ఆదేశించడంతో రైతులు తీసుకొచ్చిన కందులకు తూకాలు చేశారు. ప్రభుత్వ మద్దతు ధరకు కందులు కొంటున్నట్లు తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున కందులు తీసుకొచ్చారు. ఒక్క రోజులోనే డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 30 మంది రైతుల నుంచి 362 క్వింటాళ్ల కందులు కొన్నారు. క్వింటాలుకు మద్దతు ధర రూ.5450 రైతులకు లభించింది. దీంతో ఒక్కరోజులోనే రూ.19,62 లక్షల వ్యాపారం జరిగిందని డీసీఎంఎస్ మేనేజర్ శరీఫ్ తెలిపారు.



కొనుగోలు చేసిన కంది బస్తాలు



కొనుగోలు కేంద్రంలో తుకాలు చేస్తున్న దృశ్యం

ఓవర్ లోడ్‌ను ప్రోత్సహిస్తోంది పరిశ్రమలే..

లారీ ఓనర్స్ అసోసియేషన్ తాండూరు ప్రధాన కార్యదర్శి కరీంఖాన్

తాండూరు: ఓవర్ లోడ్‌ను ప్రోత్సహిస్తున్న పరిశ్రమలను నియంత్రించడం లేదని లారీ ఓనర్స్ అసోసియేషన్ తాండూరు ప్రధాన కార్యదర్శి కరీంఖాన్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఓవర్ లోడ్ వేసుకుంటేనే సరుకు రవాణా చేసేందుకు లారీలకు అవకాశం ఇస్తున్నారని, లేకుంటే ఇతరులకు ఇస్తున్నారని అన్నారు. పరిశ్రమలను నియంత్రించాల్సిన అధికారులు లారీలపై అడగోలుగా జరిమానాలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. లారీ యజమానుల బాధలను పట్టించుకోవడంలేదన్నారు. ఓనర్స్ పరిస్థితి కూలీలకంటే హీనంగా మారిందన్నారు. లారీలకు కిరాయి పెంచడంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడంలేదన్నారు. యజమానుల సమస్యల పరిష్కారం కోసం లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యజమానులమంతా ఈనెల 19న ధర్నా చేస్తామని తెలిపారు.



వెండితెర



హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీప : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00

ఎంసీప :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



నిరూపయోగంగా చెత్త బండ్లు

మర్పల్లి: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామానికి చెత్తబండ్లను ప్రభుత్వం సరఫరా చేసి రెండేళ్లు గడుస్తున్నా పలు గ్రామాల్లో రిక్షాలు నిరూపయోగంగా మారియి. ఇళ్లు, వీధుల నుంచి తీసిన చెత్తను ప్రతిదినం రిక్షాల్లో వేయాలి. రిక్షా నడిపే వ్యక్తికి పంచాయతీ నుంచి గౌరవ వేతనం ఇవ్వాలి. పట్లూరు పంచాయతీలో నిధుల కొరత కారణంతో రిక్షా నడిపే వ్యక్తిని నియమించక పోవడంతో వృథాగా ఉన్నాయి.

స్వచ్ఛ్ వికారాబాద్‌లో భాగస్వాములుకండి



23వవార్డులో స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో మున్సిపల్ మేనేజర్, కౌన్సిలర్



10 వవార్డులో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ మధు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు

అనంతగిరి: వికారాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ్ వికారాబాద్‌లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ మేనేజర్ నరేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని శివారెడ్డిపేట (10వవార్డు), శివరాంనగర్ (23వవార్డు)ల్లో స్వచ్ఛ్ సర్వేక్షన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులు, తమ సిబ్బందితో కలిసి వార్డుల్లోని పరిసరాలను శుభ్రంచేయడం, మురుగుకాల్వలు తీయడం, పాడుబడ్డ ప్రదేశాలు ఉంటే వాటిని శుభ్రం చేయడం, ఇంటింటికీ వెళ్లి స్వచ్ఛ భారత్ ప్రాముఖ్యతను వివరించారు. తడి, పొడిచెత్తను వేరుచేయుట, చెత్త డబ్బాలు ఏర్పాటు చేయడం లాంటి విషయాలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేరనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ స్వరూప, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యేసు, సిబ్బంది వెంకటేష, మోహన్, సల్మా, టీఆర్‌ఎస్ నాయకులు నవీన్‌కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు. పట్టణంలోని శివారెడ్డిపేటలో కౌన్సిలర్ మధు కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ దేశంలో స్వచ్ఛ భారత్ కొనసాగుతుందన్నారు. మనవార్డును మనం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జిలు వినోద్, చిన్నయ్య, జహంగీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి



ఎన్‌టీఆర్ చౌరస్తాలో 'యజ్ఞ' విద్యార్థులు



ప్లాస్టిక్ నియంత్రణపై ప్రచారాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



సంచిని అందజేస్తున్న బాలిక

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని స్వామి వివేకానంద గురుకుల పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉజ్వల్ రాజ్ అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణపై నో ప్లాస్టిక్ కాంపెయిన్‌ను శనివారం నిర్వహించారు. యజ్ఞ సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఎన్‌టీఆర్ చౌరస్తాలో నాటిక రూపంలో స్థానికులు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్‌ను వినియోగించదవద్దని నినాదాలు చేశారు. పాఠశాల తరుపున బండ్ల మీద, చిన్న దుకాణాల్లో, కూరగాయాలు, పండ్లు, పూలు అమ్మే వారందరికీ 2వేల బయో డిగ్రేడబుల్ బ్యాగులను ఉచితంగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

వైభవంగా మహా పడిపూజ



మహా పడి పూజలో పాల్గొన్న స్వాములు

బంట్వారం: మండలంలోని తొర్మామిడి వేంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. మాలధారుల శరణు ఘోషతో పూజా ప్రాంగణం మార్మోగింది. అయ్యప్ప మాలధారుల ఆటపాటలు అలరించాయి. అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. స్వాముల భజన పాటలు భక్తి పారవశ్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో స్వాములు మొగులయ్య, సుధాకగౌడ్, శ్రీనివాస్, అశోక్, అనిల్, శేఖర్, రాఘవేంద్ర, పురోషోత్తం, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

తాండూరు రూరల్: పట్టణంలోని సాయిపూర్‌లోని ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్యా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు రఘునందన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ



రవికుమార్
ఇన్‌చార్జి ఏఈ, ట్రాన్స్‌కో, మర్పల్లి

అంశం: విద్యుత్ సమస్యలు

ప్రశ్న: మండలంలో ఎన్ని విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి?

జవాబు: మర్పల్లి, పిల్లిగుండ్ల గ్రామాల్లో 33కేవీ 2 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. కొత్తగా కల్‌ఖోడలో సబ్‌స్టేషన్ ఏర్పాటుకోసం భవనం నిర్మించారు. త్వరలో సబ్‌స్టేషన్‌లో స్తంభాలు పాతి 33 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు బిగించేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని వ్యవసాయ, గృహ కనెక్షన్లు ఉన్నాయి?

జవాబు: మండలంలో వ్యవసాయ బావులు, బోర్లకు 3,500, గృహాలకు 5,600 కనెక్షన్లు ఉన్నాయి. కేటగిరి 2 కింద మరో 67 కనక్షలు ఉన్నాయి.

ప్రశ్న: ఏఏ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కొత్తగా బిగించారు?

జవాబు: కొత్లాపూర్‌లో 30, వీర్లపల్లిలో 20, శాపూర్‌లో 15 కొత్త స్తంభాలు పాతాం. షాపూర్, రామపూర్, పట్లూర్ తండా, ఘనాపూర్, మర్పల్లి తండాల్లో వేలాడుతున్న వీధి దీపాల విద్యుత్ వైర్లను పైకి లాగాం.

ప్రశ్న: విద్యుత్ సరఫరాలో ఏదైనా సమస్య ఉంటే ఆన్‌ఆఫ్ స్విచ్ బోర్డులు లేక పలు ఫీడర్లలో రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నట్లు వినిపిస్తోంది. నిజమేనా?

జవాబు: గతంలో చాలా ఫీడర్ల పరిధిలో ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డులు లేక ఇబ్బందులు ఉండేవి. ఇటీవల కల్‌ఖోడ 11 కేవీ ఫీడర్ లైన్‌లో 5, సిరిపూరం 11 కేవీ ఫీడర్ లైన్‌లో 4, బిల్కల్ 11 కేవీ ఫీడర్ లైన్‌లో 2, తుమ్మలపల్లి 11 కేవీ ఫీడర్ లైన్‌లో 23 ఎబీ స్విచ్‌లను (ఆన్‌ఆఫ్ సిస్టం) ఏర్పాటు చేశాం. గ్రామాల్లో త్వరలో ఏర్పాటుచేస్తాం.

ప్రశ్న: మండలంలో విద్యుత్ బిల్లుల బకాయి ఎంత ఉంది?

జవాబు: మండలంలో వ్యవసాయ బావులు, బోర్లు కలిగిన రైతులు సుమారుగా రూ.65 లక్షల బకాయిలు ఉండగా గృహాలకు సంబంధించి రూ.1.20 కోట్ల వరకు ఉన్నాయి.

– మర్పల్లి:

'భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..'



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.

6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్ఠా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం
సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్ఠా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమన్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం
నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషితుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!

పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వానమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహా జన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'. రాయల ఆస్థానంలో ఉండి కూడా 'రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(**మూలం:** భర్తృహరి – సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందినవారు. ఈయన 'భక్త రామదాసు'గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహా, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. 'ధర్మపురి



రామాయణం' అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.

5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన 'కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానం' అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. 'అవధాని శశాంక, ఆశుకవితా కేసరి' అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన 'శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం' అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. 'శతక మధురిమ' పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు (మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1. భండన ⏐ భీముఁడా ⏐ ర్తాజన ⏐ బాంధవుఁ
∪ ⏐ ⏐ ⏐ ∪ ⏐ ∪ ⏐ ⏐ ⏐ ⏐ ⏐ ∪ ⏐ ⏐
డుజ్వల ⏐ బాణతూ ⏐ ణకో
∪ ⏐ ⏐ ⏐ ∪ ⏐ ∪ ⏐ ⏐ ∪
పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2. ఊరూరం ⏐ జనులె ⏐ ల్ల భిక్ష ⏐ మిడరో
∪ ∪ ∪ ⏐ ⏐ ⏐ ∪ ⏐ ⏐ ∪ ⏐ ⏐ ⏐ ⏐ ∪
యుండంగ ⏐ హల్గల్గ ⏐ వో
∪ ∪ ⏐ ⏐ ∪ ∪ ⏐ ⏐ ∪
పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా, చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




విలియం గ్రే వాల్టర్


రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మరమనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి.
X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

స్నోఫాల్ – జవాబు – Snowfall

చిరు ధాన్యాల సాగు విస్తరించాలి

- రోటరీక్లబ్ సేవలు భేష్
- నూనె తయారు చేసే మిషన్ల ఏర్పాటుకు కృషి
- కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్



ఉత్తమ రైతు రాందాస్‌ను అభినందిస్తున్న కలెక్టర్ ఉమర్ జలీల్

ధారూరు: చిరు ధాన్యాల సాగు విస్తరించాలని కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ అన్నారు. గోందంగూడ గ్రామ శివారులోని గంగాధర్ ఫాంహౌస్‌లో శనివారం గ్రామీణ్‌మాల్ ఫౌండేషన్, రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గ్రామోత్సవ్ నిర్వహించారు. గోదంగుడ, జైదుపల్లి, తరిగోపుల, సర్పన్‌పల్లి దత్తత గ్రామాల రైతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ సజ్జలు, కొర్రలు, సామలు, రాగుల సాగును రోటరీ క్లబ్ ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. అలాగే పొద్దు తిరుగుడు, నువ్వులు, ఆముదం, వేరుశనగ తదితర నూనెగింజల ఉత్పతి కోసం ఉచితంగా విత్తనాలను సరఫరా చేసి ప్రోత్సహించడం సేవా భావానికి నిదర్శనమని అన్నారు. ఈ సేవలు జిల్లాలోని అన్ని గ్రామాలకూ విస్తరించాలనీ ఆయన కోరారు. చిరు ధాన్యాలను విరివిగా తీసుకుంటే ఆరోగ్యం కాపాడుకున్నవారమవుతామని అన్నారు. నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ఈ ప్రాంతంలో నూనె తయారు చేసే మిషన్‌ను సమకూరుస్తానని అన్నారు. రాష్ట్ర రోటరీక్లబ్ గవర్నర్ అబ్రహం మాట్లాడుతూ 1905లో ప్రారంభమైన రోటరీక్లబ్ సేవలు 200 దేశాల్లో 34 వేల క్లబ్‌లను నెలకొల్పి 12 లక్షల సభ్యులను సమకూర్చుకున్న ఏకైన క్లబ్ అని అన్నారు. ఒక్క సికింద్రాబాద్ క్లబ్ పరిధిలో ఈ సంవత్సరం రూ. 3.50 కోట్లను వ్యయం చేయనున్నట్లు ఆయన వివరించారు. ఇందులో 1.2 కోట్లతో 194 వాటర్‌ప్లాంట్‌లను ఏర్పాటుచేయడం, 1.50 కోట్లు ఆసుపత్రుల్లో సేవలు అందించేందుకు నిర్ణయించినట్లు ఆయన వివరించారు. గోదంగూడ గ్రామానికి వాటర్‌ప్లాంట్‌ను అందజేశామని, ఇది గంటకు 500 లీటర్ల నీటిని శుద్ధి చేస్తుందని అన్నారు. సంజీవని ఆర్గానిక్ తారాసింగ్ మాట్లాడుతూ రైతుల కోసం రూ. 30 నుంచి రూ. 40 లక్షల వరకు ఉచిత సేవలతో వ్యయం చేయనున్నట్లు చెప్పారు. జాతీయ పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) శాస్త్రవేత్త రవికుమార్ మాట్లాడుతూ వివిధ రకాల నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడానికి ఏటా రూ. 70 వేల కోట్లు వెచ్చిస్తున్నామని అన్నారు. స్థానిక రైతులతో తృణ ధాన్యాలను, నూనె గింజలను పండించడానికి చేయూత ఇస్తున్నామని వివరించారు. స్థానికంగానే స్వచ్ఛమైన నూనెను తయారు చేసి విక్రయించుకునేందుకు సేల్ పాయింట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, శాస్త్రవేత్త సతీష్, గ్రామీణ్‌మాల్ ఫౌండేషన్ డైరెక్టర్ సీతారాం, ఐఐఎంఆర్ ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ రవికుమార్, ఐఐఎంఆర్ డైరెక్టర్ విష్ణువర్ధన్, రాజేంద్రనగర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన కేంద్రం హెచ్‌ఓడీ సుధారాణి, సర్పంచులు తాళ్లపల్లి సంతోష, స్వరూప, రవికుమార్‌లు, ఉత్తమ రైతు రాందాస్, స్థానిక పెద్దలు తుకారాం, నర్సింహులు, శివకుమార్‌లు, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ రోటరీక్లబ్ సమకూర్చిన వాటర్‌ప్లాంట్‌కు సంబంధించిన పత్రాన్ని గోదంగూడ సర్పంచు స్వరూపకు అందజేశారు. అనంతరం ఆయన తృణ ధాన్యాలను, నూనె గింజల మాల్‌ను పరిశీలించారు.



గోదంగూడ సర్పంచ్ స్వరూపకు వాటర్‌ప్లాంట్ పత్రం అందజేత



చిరుధాన్యాలపై కలెక్టర్‌కు వివరిస్తున్న శాస్త్రవేత్త విష్ణువర్ధన్



'ఇంటిపని' చౌరస్తాలోనే?

బడి వదిలారు.. బస్‌రాకపాయే.. అంటూ హోంవర్క్‌ను చౌరస్తాలోనే పూర్తిచేస్తున్న విద్యార్థులు మండల పరిధిలోని ఏర్పుమళ్లకు చెందినవారు. ప్రతిరోజు పాఠశాల వదిలిన అనంతరం సాయంత్రం చీకటిపడిన తర్వాత తమగ్రామం ఏర్పుమళ్ల మీదుగా కోస్గికి వెళ్లే బస్ సౌకర్యం ఉంది. కాగా బస్ కోసం పడిగాపులు కాయటం అలవాటు పడిన ఆయా గ్రామాల విద్యార్థులు చేసేదేమిలేక రాత పనిని ఇక్కడే కానిస్తున్నారు. సకాలంలో ఇంటికి చేరే వెసులుబాటు కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

– బొంరాస్‌పేట:

న్యాయవాదుల క్రికెట్ మ్యాచ్



గెలుపొందిన రవి ఎలెవన్ జట్టు ఆనందోత్సాహాలు

అనంతగిరి: గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం న్యాయవాదులు నిర్వహించే క్రికెట్ పోటీలను శనివారం పట్టణంలోని ఎస్ఏపీ కళాశాల మైదానంలో నిర్వహించారు. న్యాయవాదులు రెండు టీంలుగా విడిపోయి మ్యాచ్ ఆడారు. ఇందులో మొదట రవి ఎలెవన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసింది. అనంతరం చేధించేక్రమంలో మహిపాల్ ఎలెవన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 96 పరుగులు మాత్రమే చేసింది. దీంతో రవి ఎలెవన్ జట్టు 9 పరుగుల తేడాతో మ్యాచ్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో న్యాయవాదులు మాధవరెడ్డి, శుభప్రద్ పటేల్ , సంతోష్‌కుమార్, శంకరయ్య, లక్ష్మణ్ , రాజశేఖర్, నర్సింహ, మహేష్, సాయి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

శారీరక శ్రమతోనే మానసిక దృఢత్వం

- క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి
- రవిశంకర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పటేల్ రవిశంకర్
- ఘనంగా ప్రారంభమైన ఏబీవీపీ యువజన క్రీడోత్సవాలు



పరుగుపందెం పోటీ..



లాంగ్ జంప్ చేస్తున్న యువతి



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న పటేల్ రవిశంకర్

తాండూరు టౌన్ : క్రీడలు యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని రవిశంకర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పటేల్ రవిశంకర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో, రవిశంకర్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో శనివారం యువజన క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా నుంచి 5కె రన్‌ను జెండా ఊపి రవిశంకర్ ప్రారంభించారు. ఈ రన్ తాండూరు వరకు కొనసాగింది. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ యువత స్వామివివేకానంద ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. సత్ప్రవర్తన, క్రమశిక్షణ, మంచిగుణాలను అలవర్చుకోవాలన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు రావడంతో పాటు శారీరకంగా దృఢంగా తయారవుతారన్నారు. శారీరక దృఢత్వంతోనే మానసిక పరిపక్వత చేకూరుతుందన్నారు. కేవలం క్రీడలే కాకుండా యువతకు అన్ని విధాలా తమ ఛారిటబుల్ ట్రస్టు అండగా ఉంటుందన్నారు. అనంతరం ఎబివిపి రాష్ట్ర అధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మానసిక స్థిరత్వాన్ని, మూర్తిమత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ముఖ్య వక్త జయదేవ్ మాట్లాడుతూ 130 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఒలింపిక్ పతకాల వేటలో చిన్న దేశాల కంటే వెనుకబడి ఉందన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, గొప్పదనాన్ని ప్రపంచ నలుమూలలా మారుమోగించాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. రవిశంకర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో యువత కోసం క్రీడలు నిర్వహించడం హర్షించదగిన విషయమన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు రాజేందర్ రెడ్డి, శంకర్‌నాయక్, ఎబివిపి జిల్లా ప్రముఖ్ కమాల్‌రెడ్డి, భాగ్ ప్రముఖ్ లక్ష్మికాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు నరహరిరెడ్డి, పటేల్ జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.





మండలంలోని అంసాన్‌పల్లిలో కొత్తగా నిర్మించిన తాగునీటి వాటర్‌ట్యాంకు నిర్వహణ లేక నిరుపయోగంగా మారింది. ప్రారంభించినప్పటి నుంచి తాగునీటి సరఫరా చేయలేదు.దీంతో వినియోగానికి ముందే అపరిశుభ్రంగా మారింది.

–బొంరాస్‌పేట:

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9494018280

'గ్రామ జ్యోతి' వెలిగేనా?

- గ్రామాభివృద్ధి కోసం ఏడురకాల కమిటీలు
- ముగిసిన కమిటీల శిక్షణ



సభ్యులకు శిక్షణ ఇస్తున్న టీఓటీ

బొంరాస్‌పేట:

గ్రామాల సంపూర్ణాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు వివిధ రకాల గ్రామస్థాయి కమిటీలు చేశారు. అందుకు కమిటీల సభ్యులకు ఆయా కమిటీల విధులు, బాధ్యతలపై గ్రామాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. సంపూర్ణ గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయతీస్థాయిలో ఏడు కమిటీలు ఏర్పాటు చేశారు. అవి..పారిశుద్ధ్యం కమిటీ, తాగునీరు, పౌష్టికాహారం ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత పేదరిక నిర్మూలన, సహజ వనరులు, వ్యవసాయం, మౌలిక వసతుల కమిటీలు ఏర్పాటయ్యాయి. మండలంలోని 24 గ్రామపంచాయతీలకుగానూ ఒక్కో గ్రామపంచాయతీలో ఏడు రకాల కమిటీలను నియమించారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి



గ్రామజ్యోతి కార్యక్రమంలో ప్రతి గ్రామపంచాయతీలో ఏడుకరాల కమిటీలు ఏర్పాటయ్యాయి. అందులో ఉన్న సభ్యులకు కమిటీలవారీగా విధులు, బాధ్యతలను తెలియజేస్తూ అవగాహన, శిక్షణ ఇచ్చాం. ఆయా కమిటీల్లో ఉన్న సభ్యులు బాధ్యతాయు తంగా పనిచేసిననాడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది.

– వెంకట్రాములు, టీఓటీ

కమిటీలకు శిక్షణ

జిల్లా పరిషత్ నుంచి డిసెంబర్ 4 నుంచి గ్రామపంచాయతీల స్థాయిలో కమిటీలకు టీఓటీలు శిక్షణ ఇచ్చారు. పనితీరును గ్రామస్థాయిలో ఉండే అన్ని రకాల కమిటీలకు నెల రోజులుగా ఇస్తున్న గ్రామ జ్యోతి శిక్షణ కార్యక్రమాలు ముగిశాయి. గ్రామ జ్యోతి శిక్షణ రిసోర్స్ పర్సన్లు (టీఓటీ) వెంకట్రాములు, శకనప్పలు సభ్యులకు విధులు, బాధ్యతల గురించి శిక్షణ ఇచ్చారు.

న్యూస్ బాక్స్

దివ్యాంగుల బస్సుపాసులకు దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తులు స్వీకరిస్తున్న డిపో అధికారి

బొంరాస్‌పేట : వికలాంగులకు ఆర్టీసీ అందిస్తున్న బస్సుపాస్‌లకోసం శనివారం పరిగి ఆర్టీసీ బస్ డీపో సిబ్బంది ప్రతాప్‌రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఉచిత బస్సు పాస్‌ల కోసం దివ్యాంగులు దరఖాస్తులు అందజేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 61 మంది దరఖాస్తులు అందజేశారని ఆయన తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు అనంతరం బస్‌పాస్‌లను అందజేస్తామన్నారు.

పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ



పుస్తకాలను పరిశీలిస్తున్న వెంకట్రామరెడ్డి

కొడంగల్ రూరల్ : మండ ల పరిధిలోని హస్నాబాద్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంఈఓ వెంకట్రామరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేస్తూ జవాబులు రాబట్టారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న మాస పరీక్షల నోటు పుస్తకాలను పరిశీలించారు. విద్యా ర్థుల హాజరుశాతాన్ని పెంచేందుకు కృషిచేయాలని హెచ్‌ఎం శాంతుకుమార్‌కు సూచించారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ విడుదల



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కుల్కచర్ల: మండల కేంద్రంలో శనివారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తారిక్ అన్వర్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు రాజప్ప, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు, కుల్కచర్ల ఎంపీటీసీ సభ్యుడు కృష్ణగౌడ్, టీజీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్యానాయక్, కేజీబీవీ ప్రిన్సిపాల్ దేవి, బండవెల్కిచర్ల ప్రధానోపాధ్యాయుడు రాములు, సంఘం మండల అధ్యక్షుడు సుర్యానాయక్, ప్రధాన కార్యదర్శి శివాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బుడుగ జంగాలకు న్యాయం చేయాలి



మండలంలోని బుడుగజంగాల కుటుంబాలకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందివ్వడంలో అధికారులు సమన్యాయం చేయాలి. గిరిజనుల స్వయం ఉపాధి రుణాలు అందివ్వడంలో ఎస్టీల్లో ఆయా ఉపకులాల ఆధారంగా ఎంపిక చేశారు. కానీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందివ్వడంలో బుడుగజంగాలను విస్మరించారు.

-నర్సింహులు, నాజీఖాన్‌పల్లి

బస్‌సౌకర్యం కల్పించాలి



మాగ్రామం లింగన్‌పల్లి నుంచి చౌదర్‌పల్లికి పాఠశాలకు వెళ్లి చదువుకుంటున్నాం. బీటీ రోడ్డు సౌకర్యం ఉన్నా బస్ సౌకర్యంలేదు. ప్రతి రోజు కాలినడకన వెళ్లాల్సివస్తోంది. వానాకాలంలో తడుస్తూ, సమయానికి పాఠశాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నాం. లింగన్‌పల్లి గేటు నుంచి హంసాన్‌పల్లి మీదుగా బస్‌సౌకర్యం కల్పించాలి.

-అనూష, విద్యార్థి, లింగన్‌పల్లి,బొంరాస్‌పేట

దళితుల హక్కులను పరిరక్షించాలి



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్నా నాయకులు

కొడంగల్ రూరల్ : దళితులకు ఉన్న భూ హక్కులను కాపాడాలని, దళితులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పలు కుల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అంబేడ్కర్ చౌరస్తాలో ఆందోళనలు చేపట్టారు. బొంరాస్‌పేట పరిధిలో రేగడిమైలారానికి చెందిన దళిత రైతు వెంకటయ్య భూమిలో దౌర్జన్యంగా దాదాపు 60 క్వింటాళ్ల కందులను తీసుకున్నారని ఆరోపించారు. 410 సర్వే నంబర్‌లో 17 ఎకరాల 15 కుంటల విస్తీర్ణం గల దళితుడి భూమి రికార్డులను అన్యాయంగా మార్చుకున్న బ్రాహ్మణ కుటుంబాలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టులో కేసు నడుస్తున్న భూమిలో ప్రభుత్వ అధికారులు పంటను దక్కించుకోవడం రాజ్యాంగ ఉల్లంఘన అని తెలిపారు. దళిత రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల పోరాట సంఘం నాయకుడు చంద్రయ్య, న్యాయవాది భవనప్ప, ఎంఎంఎం నాయకుడు గుల్షన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, అంబేడ్కర్ సంఘం నాయకులు నర్సిములు, కేవీపీఎస్ నాయకులు లక్ష్మప్ప, వెంకట్ నరేందర్ పాల్గొన్నారు.



మన కొడంగల్

సాక్షి వికారాబాద్
ఆదివారం | జనవరి | 7 | 2018

న్యూస్ బాక్స్

నేడు బీజేపీ కార్యకర్తల సమావేశం

దౌల్తాబాద్ : మండలంలోని దేవర్‌ఫసల్ వాద్ గ్రామంలో నేడు (ఆదివారం) బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు విధిగా హాజరుకావాలని కోరారు.

రజకసంఘం సభకు తరలిరావాలి



మాట్లాడుతున్న నాయకులు

బొంరాస్‌పేట: రజకసంఘం సమస్యలను పరిష్కరించుకునేందుకు ఆదివారం నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బహిరంగసభకు రజకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల రజకసంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సరూర్ నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగే బహిరంగసభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. ఇందులో మండల రజకసంఘం నాయకులు అంజిలయ్య, బాల్‌రాజ్, వెంకటయ్యతదితరులున్నారు.

సబ్సిడీపై జింక్ సల్ఫేట్

దౌల్తాబాద్ :స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 50శాతం సబ్సిడీపై రైతులకు జింక్‌సల్ఫేట్ అందుబాటులో ఉందని ఏఓ వెంకన్న తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 10కేజీల జింక్ సల్ఫేట్ బ్యాగు రూ.200లకు సబ్సిడీతో ఇవ్వనున్నట్లు చెప్పారు. అవసరమైన రైతులు తమ పట్టాధార్ పాస్‌బుక్, ఆధార్ కార్డుతో సంప్రదించాలన్నారు. ఒక్కో రైతుకు 20కేజీల జింక్ సల్ఫేట్ అందించనున్నట్లు తెలిపారు.

విలీన గ్రామాల ప్రజల ఆందోళన



మరికల్‌లో ఆందోళన చేస్తున్న విలీన గ్రామాల ప్రజలు

కుల్కచర్ల: మహబూబ్‌నగర్ జిల్లాలో విలీనమైన మరికల్, కల్మన్‌కల్వ, కొత్తపల్లి, మల్కాపూర్, చాకల్‌పల్లి గ్రామాల ప్రజలు తమను వికారాబాద్ జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ డిమాండ్‌తో ఆందోళనను తీవ్రతరం చేశారు. 18 రోజులుగా మరికల్ గ్రామంలో ఐదు గ్రామాల ప్రజలు ఆందోళన చేస్తున్నారు. తమ గ్రామాలను కుల్కచర్ల మండలంలో కలపాలని డిమాండ్ చేస్తున్నారు. మరికల్‌లో ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇకపై కుల్కచర్లలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లాతో కలపడంపై తాము నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భయాందోళనలో బడిపిల్లలు!



బొంరాస్‌పేట: మండలంలోని నాజ్‌ఖాన్‌పల్లి ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమైంది. ఓపక్క కూలిపోయింది. మరో పక్క ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో పాఠశాల విద్యార్థులు నిత్యం బిక్కుబిక్కుమంటూ పాఠశాల ఆవరణలో సంచరిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

కొడంగల్ అభివృద్ధికి పాలకులు కృషి చేయాలి

దౌల్తాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతమైన కొడంగల్ నియోజకవర్గాన్ని పాలకులు అభివృద్ధి చేయాలని టీ జేఏసీ నియోజకవర్గ చైర్మన్ అంగడిరాయిచూర్ కిష్టప్ప అన్నారు. శనివారం మండలంలోని నీటూర్ గ్రామంలో టీ జేఏసీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొడంగల్ ప్రాంత ప్రజలు చాలా మంది ఇక్కడ ఉపాధి లేకపోవడంతో పూణే, బొంబాయి ప్రాంతాలకు వలస వెళుతున్నారని, ప్రభుత్వం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం గ్రామ జేఏసీ చైర్మన్‌గా మహేష్, కన్వీనర్‌గా మొగులప్ప, అధికార ప్రతినిధి రవి, కోచైర్మన్లుగా మల్లేష్, శ్యామప్ప, మల్లప్పలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాణిక్యప్ప, గోపాల్, పులిందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ జేఏసీ కమిటీతో నాయకులు

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

కొడంగల్ రూరల్ : శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆలయ పూజారులు, ధర్మకర్తలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ధనుర్మాసపూజలు నిర్వహిస్తున్నారు. ఆలయం పూజారులు శనివారం వేకువజామున శ్రీస్వామివారిని అంగరంగ వైభవంగా విశేషపూలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. వేకువజామునే భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ధనుర్మాసంలో శ్రీస్వామివారిని గోదాదేవి అమ్మవారు నెల రోజులపాటు కొలచిన వ్రతవిధానాన్ని ఆలయంలో ప్రతిరోజూ ఓ అధ్యాయం చొప్పున ఆలయ పండితులు ధరూర్ శ్రీనివాసాచార్యులు తిరుప్పావై పారాయణం చేసి భక్తులకు వినిపించారు. అనంతరం భక్తులు తమ గోత్ర నామములతో స్వామివారికి మంగళహారతులు ఇచ్చి దర్శించుకున్నారు.



తిరుప్పావై పారాయణం వింటున్న భక్తులు

విహారయాత్రకు తరలిన విద్యార్థులు



విహార యాత్రకు వెళ్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



గోల్కొండ కోటలో విద్యార్థులు

బొంరాస్‌పేట: మండలంలోని రేగడిమైలారం ఎంపీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. హైదరాబాద్‌లో గోల్కొండ, సాలర్‌జంగ్ మ్యూజియం, జూపార్క్, చార్మినార్ తదితర ప్రదేశాలను తిలకించినట్లు హెచ్‌ఎం వెంకటేశ్ తెలిపారు. ఉపాధ్యాయులు మల్లికార్జున్, అనిత, జయశ్రీ, నాగజ్యోతి, వెంకటయ్య, చందర్ తదితరులున్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

బొంరాస్‌పేట: మండలంలో మంజూరైన కల్యాణ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం మండల కేంద్రంలో ఉంటుందని టీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, స్థానిక రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ కారెగారి శ్రీనివాస్‌లు తెలిపారు. భూలక్ష్మి చౌరస్తాలో జరిగే సమావేశంలో ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ ఉంటుందని చెప్పారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పాల్గొన్న విద్యార్థినులు

బొంరాస్‌పేట: మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం స్వ యం పరిసాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఆయా హోదాల్లో ఒకరోజు విధులు నిర్వహించి సంబురపడ్డారు. హెచ్‌ఎం రాధిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిగి తహసీల్ కార్యాలయంలో కలెక్టర్

పరిగి: ఇటీవల బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ సయ్యద్ ఉమర్ జిలాల్ శనివారం పరిగి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మొదటిసారి పరిగి వచ్చిన కలెక్టర్‌కు పరిగి తహసీల్దార్ అబీద్‌అలీ స్వాగతం పలికారు. అనంతరం కార్యాయలంలో పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా భూ రికార్డుల ప్రక్షాళన ఎంత వరకు పూర్తయ్యిందని, ఎలాంటి సమస్యలు గుర్తించారని అడిగి తెలుసుకున్నారు. ఎంత పర్సెంటేజి సమస్యలు స్థానికంగా పరిష్కరించారని ఆరా తీశారు. పరిగిలో ప్రభుత్వ భూమి, జాగ్రఫికల్ ఏరియా, తదితర విషయాలపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఇంటర్వ్యూ



ఎండీ. జాహిద్ హుస్సేన్
అంశం : నర్సరీల నిర్వహణ
ఫారెస్ట్ ఎస్‌ఓ, బొంరాస్‌పేట

ప్రశ్న: నర్సరీల నిర్వహణ ఎలా ఉంది?
జవాబు: కొత్తూరు సెంట్రల్ నర్సరీ, బొంరాస్‌పేట, ఏనెమీదితండా టెరిటోరియల్ నర్సరీలున్నాయి. ఈ నర్సరీల్లో 2.20లక్షల మొక్కలున్నాయి.

ప్రశ్న: నర్సరీల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలేవి?
జవాబు: ప్రధానంగా కూలిడబ్బుల చెల్లింపులో జరుగుతున్న జాప్యం కారణంగా కూలీలు పనులకు వచ్చేందుకు ఆసక్తి చూపడంలేదు.

ప్రశ్న: ఎలాంటి మొక్కలు పెంచుతున్నారు?
జవాబు: ఇప్పటివరకు అటవీప్రాంతంలో పెంచే మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వగా.. ఇకనుంచి రెవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు పెంచుతున్నాం. ఇకనుంచి టేకు మాత్రమే పెంచుతాం. సెంట్రల్ నర్సరీలో మరో లక్ష టేకు మొక్కలు పెంచుతాం.

ప్రశ్న: అటవీ పర్యవేక్షణ ఎలాఉంది?
జవాబు: అటవీప్రాంత సంరక్షణ, పర్యవేక్షణలో కొంతవరకు సిబ్బంది కొరత ఉంది. కొడంగల్ రేంజ్ పరిధిలో నలుగురు ఎస్‌ఓలకు ఒక్కరు, 12మంది బీట్ అధికారులకుగానూ నలుగురు మాత్రమే ఉన్నారు.

ప్రశ్న: మొక్కలు ఎండిపోతున్నాయని ఆరోపణాలు వస్తున్నాయి?
జవాబు: కూలీల కొరత కారణంగా కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డబ్బుల చెల్లింపునకు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నాం.



న్యూస్ బాక్స్

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆంజనేయులు



ప్రహ్లాద్‌రావును కలిసిన ఆంజనేయులు

పరిగి: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పరిగికి చెందిన ఆంజనేయులు నియమితులయ్యారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు శనివారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రహ్లాద్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి వమ్ము చేయకుండా జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా మన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

మరికల్‌కు బస్సులు నడపాలి



ఆర్‌ఎంకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కుల్కచర్ల: మరికల్ మార్గంలో బస్సులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ సభ్యుడు కృష్ణగౌడ్ ఆరోపించారు. కుల్కచర్ల వయా చౌడాపూర్ మీదుగా మరికల్‌కు బస్సులు వేయాలని శనివారం పరిగిలో ఆర్‌ఎం యాదగిరికి ఫిర్యాదు చేశారు. గతంలో కుల్కచర్ల నుంచి మరికల్ మీదుగా మహబూబ్‌నగర్‌కు బస్సులు నడిచేవని కోరారు. కుల్కచర్ల బస్టాండ్‌లో చాలా స్థలం ఉందని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు నాగరాజు, రాజప్ప, శివకుమార్, నర్సిములు పాల్గొన్నారు.

త్వరలో దాదాపూర్‌లో కందుల కొనుగోలు కేంద్రం



ఆంజనేయులు

పరిగి: రైతులకు మద్దతు ధర లభించేందుకు దోమ మండలంలోని దాదాపూర్‌లో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు తెలిపారు. దాదాపూర్‌లో గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని ఆయన తెలిపారు. రైతుల వినతి మేరకు మార్కెటింగ్ శాఖకు లేఖ రాయగా మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు పరిగిలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కొనుగోలు కేంద్ర ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో దాదాపూర్‌లో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

వైద్యం దైన్యం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులకే పరిమితం
- దశాబ్దాలుగా గైనకాలజిస్ట్ పోస్టు ఖాళీ
- అత్యవసమైతే పట్టణాలకు తరలింపు
- అమలుకాని 30 పడకల ఆస్పత్రి హామీ



కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల క్వార్టర్స్ దుస్థితి

కుల్కచర్ల: ప్రతిఒక్కరూ తప్పనిసరిగా కాన్పులు ప్రభుత్వ అస్పత్రుల్లో జరిగేలా చూడాలని ప్రభుత్వం పెద్ద మొత్తంలో ప్రచారం చేస్తుంది.దీనికి తోడుగ ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలను ప్రోత్సహించేందుకు కేసీఆర్ కిట్లను కూడా అందిస్తోంది. కుల్కచర్ల మండలంలో సుమారు 90 వేల మంది జనాభా ఉంది. మండల కేంద్రంలో ఒకే ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. ఈ ఆస్పత్రిలో సరైన వైద్యులు లేకపోవడంతో వైద్య సిబ్బంది సాధారణ కాన్పులు మాత్రమే చేస్తున్నారు. అత్యవసరమైన శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తే ప్రైవేటు ఆస్పత్రులకు పొమ్మంటున్నారు. దీంతో పేదలకు వైద్యం దైన్యంగా మారింది. ప్రభుత్వ లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదు.

కుల్కచర్ల మండలంలో 29 గ్రామ పంచాయతీలు 10 అనుబంధ గ్రామాలు, 110 వరకు గిరిజన తండాలు ఉన్నాయి. జిల్లాలో పెద్ద మండలంగా కుల్కచర్ల ఉంది. వీరందరికీ కుల్కచర్లలో ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఆస్పత్రిగా ఉంది. ఈ ఆస్పత్రిలో గైనాకాలజిస్ట్ డాక్టర్ లేకపోవడంతో శస్త్రచికిత్సలు చేయడం లేదు. మహిళలు పురిటి నొప్పులతో వస్తే సాధారణ కాన్పులు అయితేనే ఇక్కడ చేస్తున్నారు. సిజేరియన్ అయితే మహబుబ్‌నగర్‌కో, లేదా హైదరాబాద్‌కు పంపిస్తారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతులు ఉన్నప్పటికీ వైద్యులు లేకపోవడంతో వేరే ఆస్పత్రులకు పొమ్మని వైద్య సిబ్బంది చెబుతున్నారు.

పెరిగిన సాధారణ కాన్పులు

కుల్కచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులు పెరిగాయి. గతంలో 100 నుంచి 150 వరకు అయ్యేవి. కానీ 2017లో 292 మందికి సాధారణ కాన్పులు చేశారు. 60 నుంచి 75 వరకు కేసులను శస్త్రచికిత్స సౌకర్యం లేకపోవడంతో ఇతర ఆస్పత్రులకు తరలించారు.

సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు ఆస్పత్రులు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో గైనిక్ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులు సిజేరియన్ కేసులతో సొమ్ము చేసుకుంటున్నాయి. అత్యవసర కేసుల్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పట్టించుకోకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బు పోగొట్టుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నప్పటికీ పేదలకు వైద్యం అందడం లేదు.

కలగానే 30 పడకల ఆస్పత్రి

ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆస్పత్రిగా చేస్తామని ఏళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులు హామీలు ఇస్తూనే పోతున్నారు. ఇప్పటివరకు ఆ హామీ అమలుకాలేదు. ప్రస్తుతం ఆస్పత్రిలో సరైన పడకలు లేవు. 10మందికి ఒకేసారి వైద్యం అందించాల్సి వస్తే నేలపై పడుకోబెట్టి వైద్యం అందించాల్సిన దుస్థితి. స్థానికంగా వైద్యులు ఉండడానికి నిర్మించిన క్వార్టర్స్ శిథిలావస్థకు చేరాయి. పిచ్చి మొక్కలు మొలిచి కూలడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రాథమిక ఆస్పత్రిలో ఇద్దరు వైద్యులు ఉండాలి. కానీ ఉన్నది ఒక్క వైద్యుడు మాత్రమే ఉన్నారు. ఆస్పత్రి స్థాయిని పెంచి ఒక గైనాకాలజిస్ట్ వైద్యుడు అందుబాటులో ఉంచాలని స్థానికులు, వివిధ గ్రామస్తులు కోరుతున్నారు.



కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

అత్యవసరమైతే ఇతర ఆస్పత్రికి..



కాన్పు కోసం వచ్చిన వారిని సాధారణ కాన్పు కోసం ప్రయత్నిస్తాం. తప్పనిసరి పరిస్థితుల్లో అత్యవసరమైతే మహబూబ్‌నగర్ లేదా పరిగి ఆస్పత్రులకు తరలిస్తాం. ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉంటాయని చెప్పినా కొందరు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు. గైనిక్ వైద్యులు లేకపోవడంతో శస్త్రచికిత్సలు చేయలేకపోతున్నాం.

– మురళీకృష్ణ, వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుల్కచర్ల

లోకల్ వాయిస్


రోడ్డు ఏర్పాటుచేయాలి



పూడూరు: దామగుండం రామలింగేశ్వర స్వామి ఆలయానికి నేరుగా రోడ్డు వదలాలి. నేవీ రాడార్ ఏర్పాటు చేస్తూ దామగుండం చుట్టూ కంచె వేస్తే దర్శనం దొరకని విధంగా మారుతోంది. కేవలం ఉత్సవాల సందర్భంగా ఇవ్వడం సరికాదు. పూర్తిస్థాయిలో దారిని విడిచిపెట్టాలి. తాత్కాలికంగా గుడిని నిర్మిస్తామని అనడం సరికాదు.

– రామకృష్ణారెడ్డి, చీలాపూర్

యువతను ప్రోత్సహించాలి



ప్రతి గ్రామంలో యూత్ కమిటీ భవనం నిర్మించి యువతకు ప్రోత్సాహం కల్పించాలి. అన్ని వర్గాల వారికి రుణాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను ఇచ్చేలా అధికారులను ఆదేశించాలి. చదువుకుని ఉద్యోగాలు లేక యువతకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.

– ప్రసాద్, ఎన్కెపల్లి

గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ విడుదల



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కుల్కచర్ల: మండల కేంద్రంలో శనివారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తారిక్ అన్వర్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు రాజప్ప, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు, కుల్కచర్ల ఎంపీటీసీ సభ్యుడు కృష్ణగౌడ్, టీజీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్యానాయక్, కేజీబీవీ ప్రిన్సిపాల్ దేవి, బండవెల్కిచర్ల ప్రధానోపాధ్యాయుడు రాములు, సంఘం మండల అధ్యక్షుడు సూర్యానాయక్, ప్రధాన కార్యదర్శి శివాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



ఎంసీఏ: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30 సెల్ 9666949797
మాతంగి: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
టూ కంట్రీస్: భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30



కలెక్టర్‌కు శుభాకాంక్షలు

పరిగి: తహసీల్దార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అబీద్‌అలి, వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్ తమ సిబ్బందితో కలిసి కలెక్టర్ సయ్యద్ ఉమర్ జిలాని మర్యాదపూర్వకంగా కలిశారు. పరిగికి వచ్చిన కలెక్టర్‌ను శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వారు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, పూడూరు తహసీల్దార్ కిషన్, వీఆర్వో లింగం ఉన్నారు.

విలీన గ్రామస్తుల ఆందోళన



మరికల్‌లో ఆందోళన చేస్తున్న విలీన గ్రామాల ప్రజలు

కుల్కచర్ల: మహబూబ్‌నగర్ జిల్లాలో విలీనమైన మరికల్, కల్మన్ కల్వ, కొత్తపల్లి, మల్కాపూర్, చాకల్‌పల్లి గ్రామాల ప్రజలు తమను వికారాబాద్ జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ డిమాండ్‌తో ఆందోళనను తీవ్రతరం చేశారు. 18 రోజులుగా మరికల్ గ్రామంలో ఐదు గ్రామాల ప్రజలు ఆందోళన చేస్తున్నారు. తమ గ్రామాలను కుల్కచర్ల మండలంలో కలపాలని డిమాండ్ చేస్తున్నారు. మరికల్‌లో ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇకపై కుల్కచర్లలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లాతో కలపడంపై తాము నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కబ్జాదారులపై అధికారులకు ఫిర్యాదు

నవాబుపేట: ప్రభుత్వ నక్ష బాటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు తిమ్మారెడ్డిపల్లి గ్రామస్తులు శనివారం ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుంచి మీనపల్లి కాలన్‌కు వెళ్లేందుకు సర్వే నంబర్ 456లో నుంచి నక్ష బాటను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జా చేసి పొలంలో కలుపుకున్నాడని తహసీల్దార్ చిన్నఅప్పలనాయుడుకు గ్రామస్తులు ఎస్‌వీరెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేశం, రవీందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

మోమిన్‌పేట: అభివృద్ధిలో అందరం భాగస్వాములవుతామని ఎంపీడీఓ శైలజరెడ్డి తెలిపారు. కలెక్టర్ ఉమర్ జలీల్‌కు కలెక్టరేటులో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నాణ్యమైన విద్య అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

దోమ: నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించాలని జిల్లా పర్యవేక్షణ అధికారి లాల్య, మండల విద్యాధికారి హరిశ్చందర్ సూచించారు. మండల కేంద్రంతో పాటు మోత్కూర్ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా పర్యవేక్షణ అధికారులు సందర్శిం చారు. పదో తరగతి ప్రగతి రిపోర్టును పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన పద్ధతులను, మౌలిక వసతులను, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి వందశాతం ఉత్తీర్ణత సాధించే విదంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, భౌతికశాస్త్రంపై విద్యార్థుల పట్టు సాధించలేరని వాటిపై శ్రద్ధ వహించి విద్యార్థులను మెరుగుపరచాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను దత్తత తీసుకుని వారికి బోధనలు జరపాలని చెప్పారు.

పరిగి తహసీల్ కార్యాలయంలో కలెక్టర్



తహసీల్ కార్యాలయంలో మాట్లాడుతున్న కలెక్టర్

పరిగి: ఇటీవల బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ సయ్యద్ ఉమర్ జిలాల్ శనివారం పరిగి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మొదటిసారి పరిగి వచ్చిన కలెక్టర్‌కు పరిగి తహసీల్దార్ అబీద్‌అలీ స్వాగతం పలికారు. అనంతరం కార్యాయలంలో పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా భూ రికార్డుల ప్రక్షాళన ఎంత వరకు పూర్తయ్యిందని, ఎలాంటి సమస్యలు గుర్తించారని అడిగి తెలుసుకున్నారు. ఎంత పర్సెంటేజి సమస్యలు స్థానికంగా పరిష్కరించారని ఆరా తీశారు. పరిగిలో ప్రభుత్వ భూమి, జాగ్రఫికల్ ఏరియా, ఈ ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్యలు తదితర విషయాలపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలు, ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ తీరును తెలుసుకున్నారు. ఆయన వెంట వికారాబాద్ ఆర్డీఓ విశ్వరాథం, జిల్లా స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు



కుల్కచర్ల: ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ



కుల్కచర్ల: ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎంపీడీఓ

కుల్కచర్ల: విధుల పట్ల నిర్లక్ష్యం వహించేది ఎవరైనా సహించేది లేదని ఎంపీడీఓ తారిక్ అన్వర్ సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వం వేలకు వేలు జీతాలు ఇస్తుంది ఇంట్లో కూర్చొని కాలయాపన చేయడానికి కాదని తెలిపారు. మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి, బండవెల్కిచర్ల, రాంనగర్‌లో శనివారం ఆయన పర్యటించారు. స్వచ్ఛ పకోడ పథకంలో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. మంజూరైనవి ఎన్ని; ఎంత మంది నిర్మించుకున్నారు, ఎంతమందికి బిల్లులు అందాయి, నిర్మించుకున్న ఎవరికైనా బిల్లులు రాలేదా అని వివరాలు అడిగారు. ఒక నిర్మాణానికి రూ.6 వేలు ఇవ్వలేదని తెలుసుకొని, బొంరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి నరేశ్‌గౌడ్, ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు వెంకటయ్యలకు మెమోలో జారీ చేశారు. మూడు రోజులలో సంజాయిషీ ఇవ్వాలని కోరారు. బండవెల్కిచర్లలో గిరిజన ఆశ్రమ పాఠశాలలోను తనిఖీ చేసి సమస్యలను తెలుసుకున్నారు. పదో తరగతిలో వంద శాతం ఉతీర్ణత సాధించాలని కోరారు.


పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

కుల్కచర్ల: పదో తరగతి ఫలితాల్లో ప్రతి పాఠశాల వంద శాతం ఉతీర్ణత సాధించాలని అబ్జర్వర్స్, దోమ మండల విద్యాధికారి హరిశ్చందర్, పరిగి నంబర్–2 ప్రధానోపాధ్యాయుడు లాల్య సూచించారు. మండల పరిధిలోని బండవెల్కిచర్ల, కుల్కచర్ల ఉన్నత పాఠశాలలో శనివారం వారు పర్యటించారు. పాఠశాలలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిపై శ్రద్ధ కనబర్చాలని తెలిపారు.



కుల్కచర్లలో విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న అన్వర్

పూడూరు: పేదలకు కల్యాణలక్ష్మి వరంలాంటిదని మండల కో అప్షన్ సభ్యుడు అన్వర్ తెలిపారు. మండల పరిధిలో కంకల్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు శనివారం కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్‌లు, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, మిషన్ కాకతీయ, భగీరథ, రైతులకు నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా తదితర పథకాలు అమలు చేస్తోందని గుర్తుచేశారు. నిరుద్యోగ యువతకు ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందిస్తోందని తెలిపారు. కులవృత్తులను ప్రోత్సహించేలా ప్రత్యేకమైన ప్యాకేజీలను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మణెమ్మ, నాయకులు నర్సిములు తతదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి గోస



బషీరాబాద్ మండలం నవల్గ గ్రామ పంచాయతీ పరిధిలోని తౌర్యానాయక్‌తండాలో తాగునీటి ఎద్దడి నెలకొంది. తాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఎవరూ స్పందించడంలేదు. దీంతో రోజూ తండా వాసులు శివారులో ఉన్న బోరుబావి నుంచి తీసుకువస్తున్నారు. తల్లి దండ్రులు పనులకు వెళితే.. విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా నీటిని తీసుకువస్తున్నారు. - తాండూరు:

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

పంచాయతీ భవనాలు కలేనా!

- నిధులున్నా.. ముందుకు సాగని పనులు
- పట్టించుకోని సర్పంచ్‌లు
- నాలుగు నెలల్లో ముగియనున్న సర్పంచుల పదవీకాలం



శిథిలావస్థకు చేరిన కొత్లాపూర్ గ్రామ పంచాయతీ భవనం

తాండూరు రూరల్: అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది.. పంచాయతీ భవనాల నిర్మాణాలు. ఒక్కో పంచాయతీ భవనానికి ప్రభుత్వం రూ.13 లక్షలు నిధులు మంజూరు చేసినా ఇప్పటి వరకు పనులు ప్రారంభంకాలేదు. అంతేకాకుండా మరో నాలుగు నెలల్లో సర్పంచుల పదవీకాలం ముగుస్తుండటంతో సర్పంచులు అంత శ్రద్ధ చూపడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో పంచాయతీ భవనాలు కలగానే మిగిలాయి.

వివరాలు ఇలా ఉన్నాయి.. తాండూరు మండలానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా నూతనంగా 9 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. ఇందులో (గౌతపూర్, కరన్‌కోట్ ,చంద్రవంచ, గోనూర్, పర్వాతపూర్ , కోత్లాపూర్, జినుగుర్తి, ఐనెల్లి, చెన్‌గేస్‌పూర్)లు ఉన్నాయి. ఒక్కో పంచాయతీ భవనానికి ప్రభుత్వం రూ.13 లక్షల నిధులు విడుదల చేసింది. ఈ నూతన పంచాయతీ భవనాలు రెండేళ్లక్రితం ప్రభుత్వం మంజూరు చేసినా... ఇప్పటి వరకు పనులు ప్రారంభంకాలేదు. గౌతాపూర్ గ్రామంలో పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకున్నా సంబంధిత సర్పంచు పట్టించుకోకపోవడంతో నూతన పంచాయతీ భవనం పనులు ఇప్పటి వరకు ప్రారంభంకాలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. చంద్రవంచలో స్థలం లేకపోవడంతో పంచాయతీ భవనం అద్దెగదిలో కొనసాగుతోంది.అదేవిధంగా గోనూర్, పర్వాతపూర్, కోత్లాపూర్, జినుగుర్తి, ఐనెల్లి గ్రామాల్లో మంత్రి భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసినా ఇప్పటికి పనులు ప్రారంభంకాలేదు. నిధులు పుష్కలంగా ఉన్నాయని..పనులు ప్రారంభించడమే అలస్యమని అధికారులు చెబుతున్నారు. ఇక చెన్‌గేస్‌పూర్‌లో పంచాయతీ భవనం పిల్లర్లకే పరిమితమైంది. ఇసుక కోరత వలన పనులు ఆగాయని సదరు కాంట్రాక్టర్ చెబుతున్నారు. ఆయా గ్రామాల సర్పంచుల పదవీకాలం మరో నాలుగు నెలల్లో ముగియడంతో నూతన భవనాల నిర్మాణంపై సర్పంచులు శ్రద్ధ చూపడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సర్పంచ్‌లు ముందుకు రావడంలేదు



నూతనంగా 9 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు కరన్‌కోట్, చెన్‌గేస్‌పూర్‌లో పనులు కొనసాగుతున్నాయి. మిగతా గ్రామాల్లో సర్పంచ్‌లు ముందుకు వచ్చి స్థలం చూపించడంలేదు. సర్పంచులు ముందుకు వస్తే త్వరలో మిగతా గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.

– ఇసాక్, పంచాయతీరాజ్, ఏఈ

న్యూస్ బాక్స్

అంబేడ్కర్ చిత్రపటాన్ని ఉంచాలి



ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న నేతలు

తాండూరు: గణతంత్ర వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఉంచి జెండా ఆవిష్కరణ చేయాలని తాండూరు ఆర్డీఓకు వినతి పత్రం సమర్పించారు. మాల మహానాడు, సీఐటీయూతో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాండూరు ఆర్డీఓ వేణుమాధవరావును కలిశారు. జాతీయ పండుగలలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఉంచి గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో మాల మహనాడు రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య, పెద్దేముల్ మండల అధ్యక్షులు రమకాంత్, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, వెంకట్, అరుణ్, జుంటుపల్లి వెంకటేష్, విజయకాంత్ తదితరులున్నారు.

నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

తాండూరు రూరల్: పట్టణంలోని సాయిపూర్‌లో ప్రభుత్వ నంబర్.1 ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్యా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి యువసేన జిల్లా అధ్యక్షుడు రఘునందన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చేవేళ్ల ఎంపీ కొండావిశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిల్లో పనిచేసే వైద్య నిపుణులు హాజరవుతున్నారన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందని పేర్కొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి

తాండూరు: మహిళల ఆర్థికాభివృద్ధి సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో పెద్దేముల్, బషీరాబాద్ మండలాలకు చెందిన పెళ్లి అయిన ఆడపడుచులకు శాదిముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1,260 మంది లబ్ధిదారులకు రూ.6.42 కోట్లను షాదిముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశామన్నారు.ఈ పథకాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. అనంతరం రెండు మండలాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో తాండూరు ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ తులసీరాం, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

'మంత్రిపై విశ్వాసం పోయింది'



ఎస్సీ సెల్ విభాగం తాండూరు మండలాధ్యక్షుడిగా భాస్కర్‌కు నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్: మంత్రి మహేందర్‌రెడ్డిని ప్రజలు నమ్మడంలేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్ మహరాజ్ ఆరోపించారు. శనివారం పట్టణంలోని సిండికేట్‌లో తాండూరు మండలం జినుగుర్తి గ్రామానికి చెందిన భాస్కర్‌ను ఎస్సీసెల్ మండలాధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు భాస్కర్‌కు రమేష్ నియామకపత్రం అందజేశారు. అనంతరం రమేష్ మహరాజ్ మాట్లాడుతూ మంత్రి మహేందర్‌రెడ్డిపై ప్రజలకు విశ్వాసం పోయిందన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు పెరిగాయన్నారు. ప్రభుత్వంతో పాటు మంత్రిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తాండూరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు ఉత్తమ్‌చంద్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, మాజీ కౌన్సిలర్ వెంకట్‌రాములు, సీనియర్ నాయకులు నర్సిములు, రాములు ఉన్నారు.

లోకల్ వాయిస్

రోడ్డును బాగు చేయరూ..



జినుగుర్తి గేటు నుంచి గ్రామం వరకు ప్రధాన రోడ్డు అధ్వానంగా మారింది. రోజూ వందల సంఖ్యలో ఎర్రమట్టి లారీలు వెళుతుండటంతో రోడ్డు గుంతలమయమైంది. అంతేకాకుండా దుమ్ము,ధూళి వాహనదారుల కళ్లల్లో పడుతోంది. పోలీసులు స్పందించి అధికలోడ్‌తో వెళ్తున్న ఎర్రమట్టి లారీలపై చర్యలు తీసుకోవాలి.

- గోవింద్, జినుగుర్తి

మల్కాపూర్‌లో విలీనం చేయాలి



కోటబాసుపల్లి పరిధిలో ఉన్న వడ్డెర కాలనీని.. మల్కాపూర్ గ్రామ పంచాయతీలో విలీనం చేయాలి. కోటబాసుపల్లికి మూడు కిలోమీటర్ల దూరంలో వడ్డెరకాలనీ ఉంది. రేషన్, పెన్షన్‌కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం స్పందించి వడ్డెరకాలనీని మల్కాపూర్‌లో కలపాలి.

- శివప్ప, నాపరాతి వ్యాపారి, వడ్డెర కాలనీ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



2 కంట్రీస్: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
హలో: శాంత్‌మహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఒక్క క్షణం: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: చంద్ర 11.00, 2.00, 6, 9.00
చిలుకూరు బాలాజీ: శివశక్తి: 11.00, 2.00, 6.00, 9.00



దుమ్ము, ధూళితో అవస్థలు

యాలాల మండలం కోకట్ నుంచి రాఘవపూర్ వరకు నిలిచిన రోడ్డు విస్తరణ పనులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహనదారులు, ప్రయాణికులు ఎగసిపడుతున్న దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్రమవుతోందని వాహనదారులు వాపోతున్నారు. - యాలాల:

న్యూస్ బాక్స్

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

పెద్దేముల్(తాండూరు): రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి పాండు శనివారం రాత్రి తాండూరులో పనులు ముగించుకుని 8 గంటలకు తన బైకుపై స్వగ్రామానికి బయలుదేరాడు. గ్రామ సమీపంలోకి రాగానే రోడ్డుపైన ఆగి ఉన్న లారీని అతడి వాహనం ఢీకొడనంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో రాజు కాలు విరిగిపోయిందని వైద్యులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మండల పరిధిలోని మంబాపూర్ నుంచి ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. మార్గమధ్యంలో ట్రాక్టర్‌ను పోలీసులు అడ్డగించగా డ్రైవర్ వాహనాన్ని వదిలేసి పరారయ్యాడు. దీంతో ట్రాక్టర్‌ను ఠాణాకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మహాసభలకు తరలిరండి

కరన్‌కోట్: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఈ నెల 10,11 తేదీల్లో జరిగే సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలకు తాండూరు ప్రాంత లంబాడీలు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా ఇన్‌చార్జి ప్రతాప్‌సింగ్ రాథోడ్, అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు అజయ్ నాయక్‌లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. వికారాబాద్ జిల్లా నుంచి పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

నవాబుపేట: ప్రభుత్వ నక్ష బాటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు తిమ్మరెడ్డిపల్లి గ్రామస్తులు శనివారం ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుంచి మీనపల్లి కాలన్‌కు వెళ్లేందుకు సర్వే నంబర్ 456లో నుంచి నక్ష బాట ఉందన్నారు.

మంత్రివి నీచ రాజకీయాలు

- కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్ మహరాజ్

తాండూరు: మంత్రి మహేందర్‌రెడ్డి తాండూరులో నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్ మహరాజ్ ధ్వజమెత్తారు. శనివారం యాలాల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డిని రమేష్ మహరాజ్ పరామర్శించారు. రమేష్ మహరాజ్ మాట్లాడుతూ మంత్రి మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. పోలీసులతో కలిసి కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తు జైలుకు పంపుతున్నారన్నారు.

ఇటీవల సంగెం కలాన్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై టీఆర్ఎస్ నాయకులు దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీఆర్ఎస్ నాయకుల వినాశానానికే విపరీత బుద్ధి పుడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీనాయకులను టీఆర్



రవీందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న రమేష్ మహరాజ్

ఎస్‌లో చేరాలంటూ టీఆర్ఎస్ నాయకులు బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. వినక పోవడంతో అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తుండటం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధ చెప్పి సాగనంపడం ఖాయమన్నారు.

అంచుకు.. కంచె!

-రోడ్డు పొడువున పొంచి ఉన్న ముప్పు
-పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు

బషీరాబాద్(తాండూరు): అంచుకు కంచె ఏంటీ అనుకుంటున్నారా? అవును మీరు విన్నది నిజమే. పైన ఉన్న చిత్రాలను ఒకసారి గమనించండి.. రోడ్డుకు అంచున కంచె వేసినట్లు ఉంది కదూ..! రోడ్డుకు ఇరువైపుల పూల మొక్కలతో ఆహ్లాదంగా కనించాల్సిన రోడ్డు ముళ్ల కంచెను ఎందుకు వేశారని అనుకుంటున్నారా? అదేం కాదండి. అధికారుల నిర్లక్ష్యానికి దారుపాడువు నిదర్శం ఈ చిత్రాలు. ఇది బషీరాబాద్ – తాండూరు ప్రధాన రహదారి. రెండేళ్ల కిందట రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. నిబంధలన ప్రకారం రోడ్డు పక్కన రెండు ఫీట్ల మేర వెడల్పు మట్టిరోడ్డు ఉండాలి. కానీ ఆర్‌అండ్ బీ అధికారుల ఉదాసీనత వలన రోడ్డుకు ఇరువైపుల ఏపుగా ముళ్ల పొదలు కంచెలా పెరిగాయి. వాహనాలు రోడ్డు దించాలంటే ముళ్ల కంచెలో పడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. మండలంలోని నవల్ల నుంచి బషీరాబాద్ వరకు గల రోడ్డుకు ఇరువైపుల ఇలా ముళ్ల కంచెతో విస్తరించింది. దీంతో వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కంచెను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బషీరాబాద్- కొర్విచెడ్ మధ్యలో ప్రధాన రోడ్డు అంచున ముళ్ల కంచె





కొర్విచెడ్- నవల్ల మధ్య గల రోడ్డు మార్గంలో ఇలా..

గడపగడపకు బీజేపీ ప్రచారం..

తాండూరు: పట్టణంలోని ఇందిరాగనగర్, హమాలి బస్తీలలో శనివారం బీజేపీ నాయకులు గడపగడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు భద్రేశ్వర్ ఆద్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అవగహన కల్పించారు. గ్రామాలు, పట్టణాలను శుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టిందని ప్రజలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, నాయకులు భాస్కర్, సంగమేశ్వర్, రాములు తదితరులున్నారు.



ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయాలి

తాండూరు: విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని గౌతమి మోడల్ స్కూల్ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, వ్యాపారవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ పాల్గొన్నారు. రోజు వారి ప్రత్యేకతలపై విద్యార్థులకు అవసరమయ్యే విధంగా క్యాలెండర్‌లను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమన్నారు.



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఇంటర్వ్యూ



కృష్ణకాంత్
మండల వ్యవసాయ అధికారి, యాలాల

అంశం : వరి పంటలో జాగ్రత్తలు

ప్రశ్న: చలికాలంలో వరి నారుమడులను రక్షించుకోవడం ఎలా?

జవాబు: చలికాలంలో వరి నారుమడులు దెబ్బతినే అవకాశం ఉంది. రాత్రివేళ నారుమడి చుట్టూ పరదాలు, చీరలు, పాలథీన్ కవర్లు కట్టి రక్షించుకోవడానికి చర్యలు తీసుకోవాలి. లేదంటే చలి ప్రభావంతో వరిలో ఎదుగుదల తగ్గి, వరి ఎర్రబడి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది.

ప్రశ్న: నారుమడి రక్షణకు ఎలాంటి మందులు వాడాలి?

జవాబు: వరి నారుమడిని రక్షించేందుకు జింక్ సల్ఫేట్‌ను లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున కలుపుకొని పది రోజుల్లో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి.

ప్రశ్న: వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

జవాబు: ప్రస్తుతం వేరుశనగ పంటను లద్దెపోరుగు సోకిందనే ఫిర్యాదులు వస్తున్నాయి. తక్కువ వ్యయం అయ్యే ఖర్చుతో సమస్య పరిష్కరించుకోవచ్చు. మోనోక్రోటోఫాస్, తవుడు, బెల్లం మిశ్రమాన్ని బాగా కలుపుకొని చిన్న సైజు బాల్స్ రూపంలో తయారు చేసుకోవాలి. బాల్స్‌ను వేరుశనగ పంట మధ్య, మధ్యలో సాయంత్రం వేళ చల్లాలి. దీనికి కేవలం రూ.100 నుంచి రూ.150 వరకు మాత్రమే ఖర్చవుతుంది.

ప్రశ్న: పంట బీమాకు ఆఖరుతేదీ ఎప్పటివరకు ఉంది?

జవాబు: వరి, వేరుశనగ పంటలకు గాను ఈనెల 31 చివరి తేది ఉంది. వరికి ఎకరాకు రూ.435, వేరుశనగ ఎకరాకు రూ.300లతో బీమా చేసుకునేందుకు అవకాశం ఉంది. ఈ విషయాన్ని మండల రైతులకు తెలియజేస్తున్నాం. – యాలాల:

హలో సాక్షి..
వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600



ప్రారంభానికి నోచుకోని స్త్రీ శక్తి భవనం



మర్పల్లి: మండల కేంద్రంలో రూ.25 లక్షలతో నిర్మించిన స్త్రీ శక్తి భవన నిర్మాణం పనులు పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు ప్రాంభానికి నోచుకోవడంలేదు. దీంతో భవనం నిరూపయోగంగా మారింది. ఇంతకు ముందు నిర్మించిన భవనం చిన్నదిగా ఉండడంతో మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి స్త్రీ శక్తి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పొదుపు సంఘాల సభ్యులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

అధికారులు పద్ధతి మార్చుకోవాలి

- వ్యవసాయ సబ్సిడీ పరికరాలేవీ?
- ఉపాధి కూలీల, మరుగుదొడ్ల బిల్లులు రావా?
- అధికారులను నిలదీసిన సభ్యులు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి



హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

నవాబుపేట: అధికారులు పద్ధతి మార్చుకోవాలి. మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశానికి రాని అధికారులు ప్రజలు ఏం మేలు చేస్తారని జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పాండురంగారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. వ్యవసాయ కార్యక్రమాల పై వివరించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యయ్య అన్నారు. ఆ శాఖనుంచి ఎవరూ రాకపోవడంతో పశువైద్య శాఖను ఆదేశించారు. జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ, ఆర్‌టీసీ, వ్యవసాయ, ఎక్సైజ్, పరిశ్రమలు, తదితర శాఖల అధికారులు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వరకు కలెక్టర్‌కు ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇది కేవలం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఈ విషయంపై ఉన్నతాధికారులను నిలదీసామని ఆయన తెలిపారు. అనంతరం సర్పంచ్ భీంరెడ్డి కల్పించుకుని కేజీబీవీలో విద్యార్థులకు కనీస వసతులు కూడా లేవని, ఏడాది కావస్తున్నా నూతన భవన నిర్మాణాన్ని పూర్తిచేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్పందించిన ఎంపీడీఓ విషయాన్ని కలెక్టర్, డీఈఓకు ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామీణాభివృద్ధిపై ఈఓఆర్‌డీ అనిత వివరిస్తుండగా స్పందించిన పలు గ్రామాల సభ్యులు తాము పన్నులు వసూలు చేసి ఎస్‌టీఓలో జమ చేస్తే ఆ డబ్బులు మళ్లీ తీసుకోవడానికి ఫ్రీజింగ్ పెడుతున్నారు. దాదాపు 800 మంది ప్రజల పేర్లు రేషన్ కార్డుల్లో మిస్సయ్యాయని, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, భీంరెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. అక్నాపూర్‌లో అంగన్‌వాడీ ఆయా పోస్టు ఖాళీగా ఉందని, ఈ నెల 11 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూపర్‌వైజర్ రేవతి తెలిపారు. దీంతో స్పందించిన సర్పంచ్‌లు నర్సమ్మ, భీంరెడ్డి కడ్చర్లలో టీచర్, ఆయాలు ఇద్దరు లేక సెంటర్ మూతపడిందని, పిల్లలు ఉన్న చోట టీచర్, ఆయాను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు. స్పందించిన సీడీపీఓ మల్లేశ్వరమ్మ కలెక్టర్, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారికి లెటర్ పంపి నియమించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్తయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు, ఎంఈఓ గోపాల్, ఈఓఆర్‌డీ అనిత, వైస్ ఎంపీపీ సుజాత, సీడీపీఓ మల్లేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు పరమేష్, కొండరెడ్డి, శోభరాణి, నర్సింలు, సర్పంచ్‌లు భీంరెడ్డి, జంగయ్య, నర్సింలు, తిరుపతిరెడ్డి, రాములు, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

స్పందించి.. నిర్మిస్తున్నారు

సాక్షి ఎఫెక్ట్..



మురుగు కాల్వ పనులు చేస్తున్న దృశ్యం

మోమిన్‌పేట: గత నెల 12న సాక్షిలో వచ్చిన వాట్సాఫ్ ఫొటో వార్తకు పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. జిల్లా టాబ్లాయిడ్‌లో మురుగు కాల్వ మరమ్మతులకు రావడంతో చెత్తాచెదారంతో నిండి నీరంతా నిలువ ఉండి దుర్వాసన వస్తుందని, చుట్టూపక్కల నివాసుతులు ఆందోళన వ్యక్తంచేశారని సాక్షిలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు మురుగు కాలువ నిర్మాణ పనులు చేపట్టారు.

దాతృత్వం చాటిన విద్యార్థి



అన్నం పొట్లం ఇస్తున్న విద్యార్థి

అనంతగిరి: మండలంలోని ధన్నారంలో యజ్ఞ ఆశ్రమం తరుపున స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో 200 మందికి అన్నదానంలో భాగంగా ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఓ విద్యార్థి మతిస్థిమితం లేని వ్యక్తికి అన్నం పొట్లం ఇచ్చి, తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

అభివృద్ధిలో భాగస్వామ్యమవుదాం



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీడీఓ శైలజరెడ్డి

మోమిన్‌పేట: మండలాల అభివృద్ధిలో అందరం భాగస్వాములం అవుదామని ఎంపీడీఓ శైలజరెడ్డి అన్నారు. నూతనంగా కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్‌కు కలెక్టరేటులో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

బాట కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

నవాబుపేట:

ప్రభుత్వ నక్ష బాటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు తిమ్మరెడ్డిపల్లి గ్రామస్తులు శనివారం ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుంచి మీనపల్లి కాలన్‌కు వెళ్లేందుకు సర్వే నంబర్ 456లో నుంచి నక్ష బాట ఉందన్నారు. దాన్ని ఒక రియల్ ఏస్టేట్ వ్యాపారి అక్కడ భూమి కొనుగోలు చేసి నక్షబాటను కూడా కబ్జా చేసి వారి పొలంలో కలుపుకొన్నాడన్నారు. తద్వారా ఆ చుట్టు పక్కల పొలాల రైతులకు బాటలేకుండా పోయిందన్నారు. ఈ విషయమై తాము వారిని అడిగితే బెదిరిస్తున్నారని వారు తహసీల్దార్ చిన్నఅప్పలనాయుడుతో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎస్‌వీరెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేశం, రవీందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కందులు కొనాలి



మర్పల్లి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిలో రెండు వారాల కిందట ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు చేయడంలేదు. దీంతో రైతులు కందులు విక్రయించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన కొనుగోళ్లు చేయకపోవడంతో వ్యాపారులు రూ.4,500లకే కొనుగోలు చేస్తున్నారు.

- సాయన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి



మర్పల్లి: ఆదర్శపాఠశాల సమీపంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన బస్‌షెల్టర్ ఏర్పాటుచేయాలి. ప్రతిరోజు వివిధ గ్రామాల నుంచి సుమారు 750 మంది విద్యార్థులు ఈ పాఠశాలకు వస్తున్నారు. పాఠశాల సమీపంలో బస్‌షెల్టర్ లేక రెండు కిలోమీటర్లు నడిచి రావాల్సి వస్తోంది. దీంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారింది. బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి.

- మజార్, టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

మన వికారాబాద్
సాక్షి వికారాబాద్
ఆదివారం | జనవరి | 7 | 2018



వెండితెర



హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీఏ : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
ఎంసీఏ :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



నిరూపయోగంగా చెత్త బండ్లు

మర్పల్లి: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామానికి చెత్తబండ్లను ప్రభుత్వం సరఫరా చేసి రెండేళ్లు గడుస్తున్నా పలు గ్రామాల్లో రిక్షాలు నిరూపయోగంగా మారియి. ఇళ్లు, వీధుల నుంచి తీసిన చెత్తను ప్రతిదినం రిక్షాల్లో వేయాలి. రిక్షా నడిపే వ్యక్తికి పంచాయతీ నుంచి గౌరవ వేతనం ఇవ్వాలి. పట్లూరు పంచాయతీలో నిధుల కొరత కారణంతో రిక్షా నడిపే వ్యక్తిని నియమించక పోవడంతో వృథాగా ఉన్నాయి.

స్వచ్ఛ్ వికారాబాద్‌లో భాగస్వాములుకండి



23వవార్డులో స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో మున్సిపల్ మేనేజర్, కౌన్సిలర్



10 వవార్డులో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ మధు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు

అనంతగిరి:

వికారాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ్ వికారాబాద్‌లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ మేనేజర్ నరేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని శివారెడ్డిపేట (10వవార్డు), శివరాంనగర్ (23వవార్డు)ల్లో స్వచ్ఛ్ సర్వేక్షన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులు, తమ సిబ్బందితో కలిసి వార్డుల్లోని పరిసరాలను శుభ్రంచేయడం, మురుగుకాల్వలు తీయడం, పాడుబడ్డ ప్రదేశాలు ఉంటే వాటిని శుభ్రం చేయడం, ఇంటింటికీ వెళ్లి స్వచ్ఛ్ భారత్ ప్రాముఖ్యతను వివరించారు. తడి, పొడిచెత్తను వేరుచేయుట, చెత్త డబ్బాలు ఏర్పాటు చేయడం లాంటి విషయాలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేరనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ స్వరూప, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యేసు, సిబ్బంది వెంకటేష, మోహన్, సల్మా, టీఆర్ఎస్ నాయకులు నవీన్‌కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు. పట్టణంలోని శివారెడ్డిపేటలో కౌన్సిలర్ మధు కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ దేశంలో స్వచ్ఛ్ భారత్ కొనసాగుతుందన్నారు. మనవార్డును మనం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జిలు వినోద్, చిన్నయ్య, జహంగీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి



ఎన్‌టీఆర్ చౌరస్తాలో 'యజ్ఞ' విద్యార్థులు



ప్లాస్టిక్ నియంత్రణపై ప్రచారాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



సంచిని అందజేస్తున్న బాలిక

అనంతగిరి:
వికారాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని స్వామి వివేకానంద గురుకుల పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉజ్వల్ రాజ్ అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణపై నో ప్లాస్టిక్ కాంపెయిన్‌ను శనివారం నిర్వహించారు. యజ్ఞ సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఎన్‌టీఆర్ చౌరస్తాలో నాటిక రూపంలో స్థానికులు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్‌ను వినియోగించదవద్దని నినాదాలు చేశారు. పాఠశాల తరుపున బండ్ల మీద, చిన్న దుకాణాల్లో, కూరగాయాలు, పండ్లు, పూలు అమ్మే వారందరికీ 2వేల బయో డిగ్రేడబుల్ బ్యాగులను ఉచితంగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

వైభవంగా మహా పడిపూజ



మహా పడి పూజలో పాల్గొన్న స్వాములు

బంట్వారం: మండలంలోని తొర్మామిడి వేంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. మాలధారుల శరణు ఘోషతో పూజా ప్రాంగణం మార్మోగింది. అయ్యప్ప మాలధారుల ఆటపాటలు అలరించాయి. అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. స్వాముల భజన పాటలు భక్తి పారవశ్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో స్వాములు మొగులయ్య, సుధాకగౌడ్, శ్రీనివాస్, అశోక్, అనిల్, శేఖర్, రాఘవేంద్ర, పురోషోత్తం, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

తాండూరు రూరల్: పట్టణంలోని సాయిపూర్‌లోని ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్యా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు రఘునందన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ

రవికుమార్

ఇన్‌చార్జి ఏఈ, ట్రాన్స్‌కో, మర్పల్లి

అంశం: విద్యుత్ సమస్యలు



ప్రశ్న: మండలంలో ఎన్ని విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి?

జవాబు: మర్పల్లి, పిల్లిగుండ్ల గ్రామాల్లో 33కేవీ 2 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. కొత్తగా కల్‌ఖోడలో సబ్‌స్టేషన్ ఏర్పాటుకోసం భవనం నిర్మించారు. త్వరలో సబ్‌స్టేషన్‌లో స్తంభాలు పాతి 33 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు బిగించేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని వ్యవసాయ, గృహ కనెక్షన్లు ఉన్నాయి?

జవాబు: మండలంలో వ్యవసాయ బావులు, బోర్లకు 3,500, గృహాలకు 5,600 కనెక్షన్లు ఉన్నాయి. కేటగిరి 2 కింద మరో 67 కనక్షలు ఉన్నాయి.

ప్రశ్న: ఏఏ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కొత్తగా బిగించారు?

జవాబు: కొత్లాపూర్‌లో 30, వీర్లపల్లిలో 20, శాపూర్‌లో 15 కొత్త స్తంభాలు పాతాం. షాపూర్, రామపూర్, పట్లూర్ తండా, ఘనాపూర్, మర్పల్లి తండాల్లో వేలాడుతున్న వీధి దీపాల విద్యుత్ వైర్లను పైకి లాగాం.

ప్రశ్న: విద్యుత్ సరఫరాలో ఏదైనా సమస్య ఉంటే ఆన్‌ఆఫ్ స్విచ్ బోర్డులు లేక పలు ఫీడర్లలో రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నట్లు వినిపిస్తోంది. నిజమేనా?

జవాబు: గతంలో చాలా ఫీడర్ల పరిధిలో ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డులు లేక ఇబ్బందులు ఉండేవి. ఇటీవల కల్‌ఖోడ 11 కేవీ ఫీడర్ లైన్‌లో 5, సిరిపూరం 11 కేవీ ఫీడర్ లైన్‌లో 4, బిల్కల్ 11 కేవీ ఫీడర్ లైన్‌లో 2, తుమ్మలపల్లి 11 కేవీ ఫీడర్ లైన్‌లో 23 ఎబీ స్వీచ్‌లను (ఆన్‌ఆఫ్ సిస్టం) ఏర్పాటు చేశాం. గ్రామాల్లో త్వరలో ఏర్పాటుచేస్తాం.

ప్రశ్న: మండలంలో విద్యుత్ బిల్లుల బకాయి ఎంత ఉంది?

జవాబు: మండలంలో వ్యవసాయ బావులు, బోర్లు కలిగిన రైతులు సుమారుగా రూ.65 లక్షల బకాయిలు ఉండగా గృహాలకు సంబంధించి రూ.1.20 కోట్ల వరకు ఉన్నాయి.

– మర్పల్లి: